# జనగణనకు సన్నాహాలు షురూ




ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 08 మార్చి, 2026 | పేజీలు :08

# తహసీల్దార్‌పై అక్రమ ఆస్తుల కేసు

## సుమారు రూ. 4 కోట్ల ఆస్తులు వెలుగులోకి



**ప్రజాపక్షం/గజ్వేల్:**కరీంనగర్‌కు చెందిన గజ్వేల్ మండల తహసీల్దార్ కామంట శ్రవణ్ కుమార్ పై ఆదాయానికి మించిన ఆస్తుల కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు. విధుల్లో ఉన్న సమయంలో అక్రమ మార్గాల్లో ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణల నేపథ్యంలో దాడులు నిర్వహించి అక్రమ ఆస్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇంకా తనిఖీలు, విచారణ జరుగుతుంది.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## ప్రభుత్వ కార్యాలయాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ప్రజాపక్షం/ములుగు:**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 99 రోజులు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ములుగు మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో పత్తిపల్లి రోడ్డు వద్ద విద్యుత్ లైన్లను, జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని, మిషన్ భగీరథ, ఇరిగేషన్ కార్యాలయాలను, లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు మున్సిపాలిటీ పత్తిపల్లి రహదారి హాస్పటల్ నుండి తోపుకుంట వరకు రోడ్డు విస్తరణలో సిసి రోడ్డులో ఉన్న విద్యుత్ లైన్ షిఫ్టింగ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. లైన్ షిఫ్టింగ్ చేసే సమయంలో సంబంధిత కౌన్సిలర్, ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని అన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కలెక్టర్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాన్ని పరిశీలించి త్రాగునీటి శుద్ధి కేంద్రాన్ని, వంటగదిని, భోజనం, స్టోర్ రూమ్, కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యాలయ పరిసరాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్‌ను ఆదేశించారు. వసతి గృహంలో భోజన సదుపాయాలు, ఉపాధ్యాయుల పనితీరు, వసతుల కల్పన గురించి స్వయంగా విద్యార్థులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని విద్యార్థులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఇరిగేషన్, మిషన్ భగీరథ కార్యాలయాలను నీటి నాణ్యత ప్రయోగశాలను పరిశీలించి పెండింగ్ ఫైళ్లను వెంటనే క్లియర్ చేయాలని కార్యాలయ పరిసర ప్రాంతాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని నూతన కలెక్టరేట్ ఎదురుగా ఉన్న స్థలంలో లైసెన్సుడ్ సర్వేయర్ల ప్రాక్టికల్‌గా భూ సర్వే చేస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించి డిజిటల్ సర్వే పరికరాల పనితీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు. సర్వే చేసే క్రమంలో ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, ఆర్‌డిఓ వెంకటేష్, ఎలక్ట్రిసిటీ డిఈఈ నాగేశ్వరరావు, మున్సిపాలిటీ కమిషనర్ రమేష్, ములుగు తహసీల్దారు విజయభాస్కర్, విద్యాలయ ప్రిన్సిపాల్ నర్మదా భాయ్, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ సమగ్రాభివృద్ధికి సమన్వయంతో చర్యలు చేపట్టాలి

## జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశా) సమావేశం

**ప్రజాపక్షం/హనుమకొండ:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ జిల్లాను అభివృద్ధిపథంలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య అధ్యక్షతన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ(దిశా) సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో గత దిశా సమావేశంలో నిర్ణయించిన అంశాలపై తీసుకున్న చర్యలు, మహిళా శిశు సంక్షేమ, జిల్లా వైద్య ఆరోగ్య, విద్యా, వ్యవసాయ గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య, నీటి పారుదల, గనులు, భూగర్భ జల, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి, జిల్లా ముఖ్య ప్రణాళిక తదితర శాఖలకు సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, వాటి పురోగతి, చేపట్టాల్సిన చర్యలపై ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యేలు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సమావేశంలో




దిశా కమిటీ చైర్ పర్సన్, వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా వైద్యానికి అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్స్ పై దృష్టి సారించాలని అదేవిధంగా పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాల సంఖ్యను గణనీయంగా పెంచాలన్నారు. హనుమకొండ జిల్లా పదో తరగతి ఫలితాల్లో అగ్రస్థానంలో ఉండాలన్నారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలు పూర్తయ్యేంతవరకు స్నాక్స్ అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో బాలికలకు టాయిలెట్స్ ఉండాలనేది ఎంతో ముఖ్యమని సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ఇచ్చిందని పేర్కొన్నారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో వైద్య ఆరోగ్య సంబంధించిన అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించాలన్నారు. జిల్లాలో ఎయిడ్స్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన జి రామ్ జీ పథకం గైడ్లైన్స్ గురించి తెలియజేయాలన్నారు.రోడ్లపై చాలా చోట్ల విద్యుత్ దీపాలు లేవని, వెంటనే అమర్చాలని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్,భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు,ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య,స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి,వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు తదితరులు మాట్లాడారు.అలాగే జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు సమస్యలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలని అధికారులకు సూచించారు గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతి కొరకు అధికారులంతా సమిష్టిగా పనిచేస్తూ ప్రగతి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కోరారు.జిల్లాలోని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో లీకేజీ సమస్యలను ఎప్పటికప్పుడు అరికడుతూ ఆయా డివిజన్లో ఏఈల ద్వారా తాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని ఫిల్టర్ బెడ్లలో చేపట్టిన మరమ్మతులు ఈ నెల 31 తేదీ వరకు పూర్తి చేస్తామన్నారు. సమావేశం అనంతరం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన బాలికలకు వేసే హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమం, అదేవిధంగా టీజీ రెడ్కో ఆధ్వర్యంలో తయారుచేసిన ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన పథకానికి సంబంధించిన పోస్టర్లను ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ రవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల ప్రధాన కార్యదర్శిగా తిరుపతి

ప్రజాపక్షం/నడికూడ: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా హనుమకొండ జిల్లా నడికూడ మండల పరిధిలోని కౌకొండ గ్రామానికి చెందిన లింగాల తిరుపతిని నియమించినట్లు తెలంగాణ ఉద్యమకారుల ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు భాష బోయిన రవీందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం యొక్క నిబంధనలకు లోబడి సంఘ సభ్యులను విస్తరించుకుంటూ తెలంగాణ ప్రజల అలాగే ఉద్యమకారుల ఆకాంక్షలను నెరవేర్చుటకు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కొరకు ఆత్మగౌరవం సంక్షేమం కొరకు కృషి చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకీ బాధ్యతను అప్పగించిన జిల్లా అధ్యక్షులు రవీందర్ యాదవ్ కు అలాగే నా నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మహిళా ఉద్యోగులకు ఘన సన్మానం

ప్రజాపక్షం/నడికూడ:అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నడికూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మహిళా ఉద్యోగులందరికీ నడికూడ ఎంపీడీఓ రామకృష్ణ..తహసీల్దార్ రాణి,ఏపీవో విద్యావతి,సీనియర్ సహాయకులు సరోజన, పంచాయతీ కార్యదర్శులు శ్రీభార్గవి,కరుణ, స్వప్న, వెన్నెల,శ్రావ్య,టిఏలు కుసుమ, స్వప్న, రాధిక, అంగన్వాడీ వారికి కూడ సన్మానం చేశారు. మహిళలు అందరు కూడ పురుషులతో పాటు మహిళలు కూడా అన్ని రంగాలలో ముందు వరుసలో ఉంటున్నారని ప్రతి వారు కూడ కుటుంబంలో వారి మగ పిల్లలకి ఆడపిల్లలను స్త్రీలను గౌరవించే సంస్కారాన్ని నేర్పించాలని ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసీ రజనీకాంత్,అన్ని గ్రామాల కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్స్,ఈజీఎస్ సిబ్బంది,మినిస్టర్ సిబ్బంది కార్యాలయ సిబ్బంది గోవిందు నవీన్ కుమార్ దొంతుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



ప్రజాపక్షం/ఎల్కతుర్తి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శనివారం ఎల్కతుర్తి మండలం గోపాల్ పూర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో ఎంపీడీవో, ఎంపీవో, సర్పంచ్ కర్రే లక్ష్మి, ఉప సర్పంచ్ మార్పాక సందీప్, పంచాయతీ కార్యదర్శి మిల్యార్రి గణపతి, వార్డు సభ్యులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల పరిశుభ్రతను కాపాడటం ప్రతి పౌరుని బాధ్యత అని అన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలంటే రోడ్లపై చెత్త, చెదారం వేయకుండా గ్రామంలో ఉన్న ప్రజలు జాగ్రత్త పడాలని, అంతేకాకుండా తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా నిర్వహించాలని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటే ప్రతి గ్రామం ఉత్తమ గ్రామంగా ఉంటుందని సూచించారు.

# సమాజాభివృద్ధికి మహిళలు త్యాగాలు చేయాలి



ప్రజాపక్షం/హనుమకొండ : సమాజంలోని అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళాలోకం సామాజిక అభ్యున్నతికై మరింత కృషి చేయాలని కాకతీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ యం.స్వర్ణలత అభిలషించారు.ఉమ్మడి వరంగల్లు జిల్లా అభ్యుదయ రచయితల సంఘం పక్షాన కమిటీ అధ్యక్షులు బూర భిక్షపతి అధ్యక్షతన స్థానిక ప్రభుత్వ బాలికోన్నత పాఠశాల లష్కర్ బజారులో అరసం నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.నేటి సమాజంలో స్త్రీలపై జరుగుతున్న అఘాయిత్యాలు పెచ్చరిల్లుతున్నా,వాటిని స్వార్థపర రాజకీయ నాయకుల ప్రమేయాలతో సరైన న్యాయం జరగడంలేదని అభిప్రాయపడ్డారు.అధ్యక్షోపన్యాసం చేసిన భిక్షపతి మాట్లాడుతూ అరసం బాధ్యతగా ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయిని యం.ఉమ ప్రసంగిస్తూ ఎన్నో ఉద్యమాల ఫలితంగా పని గంటల వేళలు తగ్గించడంతో పాటు అన్ని రంగాల్లో మహిళలకు ప్రాధాన్యతలు పెరుగు తున్నాయ న్నారు.ఈసందర్భంగా విద్యార్థినులకు వ్యాసరచన,వక్తృత్వ,పాటల,కవితల పోటీలు నిర్వహించారు విజేతలకు సిద్దోజు రామబ్రహ్మం బహుమతుల నందించారు. ఈ కార్యక్రమంలో మహిళామణులను అరసం సన్మానించింది.ఈ సభలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పల్లేరు వీరస్వామి, ఉపాధ్యక్షులు నిధి,జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మార్క శంకరనారాయణ,కవులు డాక్టర్ కాసర్ల రంగారావు,ఎర్రా ప్రసూన పాఠశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌డీఎఫ్‌సీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు..



ప్రజాపక్షం/కాజీపేట :అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కాజీపేటలోని ఎన్ఐటీ సమీపంలో ఉన్న హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ శాఖలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. బ్యాంకు అధికారుల ఆహ్వానం మేరకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కుమార్తె డాక్టర్ శ్రీగోధ విష్ణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బ్యాంకులో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె పేర్కొన్నారు.నేటి సమాజంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, గుర్తింపు లభించడం గర్వకారణమని తెలిపారు. వంటింటి నుంచి అంతరిక్షం వరకు మహిళలు తమ ప్రతిభను చాటుతూ ప్రతి రంగంలో రాణిస్తున్నారని ఆమె అన్నారు.స్థానికంగా మహిళలకు ఎటువంటి సమస్యలు ఉన్నా తమ కుటుంబం ఎప్పుడూ అండగా ఉంటుందని, తమ ఇంటి తలుపులు ఎల్లప్పుడూ ప్రజలకు తెరిచే ఉంటాయని మహిళా ఉద్యోగులకు భరోసా కల్పించారు.ఈ బ్యాంకు పూర్తిస్థాయిలో మహిళా ఉద్యోగుల చేత నిర్వహించబడుతున్న శాఖ కావడం విశేషమని, ఇది మహిళా సాధికారతకు మంచి ఉదాహరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు మహిళా సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలి

## రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న



ప్రజాపక్షం/రఘునాథపల్లి: యాసంగి పంటకు పెట్టుబడిగా ఇవ్వాల్సిన రైతు భరోసా నిధులు ఇవ్వకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఆది సాయన్న, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శివర్గ సభ్యులు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని శ్రీమన్నారాయణపురం గ్రామంలో సీపీఐ గ్రామ పార్టీ అధ్యక్షుడు తుడి బిక్షపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ వెంటనే ప్రభుత్వం రైతు భరోసా నిధులు రైతులకు ఇవ్వకపోతే సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శ్రీనివాస్, వేణుబాబు, రాములు, యాదగిరి, హనుమాజీ, నాయకులు స్వామి, రాములు, మల్లయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## యూనియన్ గౌరవాధ్యక్షుడు బొట్ల చక్రపాణి ప్రభుత్వానికి హెచ్చరిక



ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : గత ఎన్నికల ముందు గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను ఈ అసెంబ్లీ సమావేశాలలో అమలు చేయకపోతే సంఘ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు బొట్ల చక్రపాణి రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం సుందరయ్య భవనంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంద సాంబయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా చక్రపాణి పాల్గొని మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి నెల ఐదో తారీకు లోపు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు ఇస్తామని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, జీతాల పెంపుదల ఉద్యోగ భద్రత ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీలు నీటిమూటలయ్యాయని ఆయన విమర్శించారు. గత మూడు నెలల నుండి జీతాలు రాక కార్మికులు అర్ధ ఆకలితో అలమటిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే సంఘం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె రామన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 9న ఎంపీడీవో ఆఫీస్ ల ముందు ధర్నాలు, 12 నుండి 14 వరకు ఎమ్మెల్యేల కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించి ఈ అసెంబ్లీ సమావేశాలలో మా సమస్యలపై మాట్లాడాలని వినతి పత్రాలు ఇస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కావున ఈ కార్యక్రమాలను జిల్లాలో ఉన్న గ్రామపంచాయతీ కార్మికులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు గాదె కుమారస్వామి గాజుల సమ్మయ్య, కుమ్మరి స్వామి బండి చంద్రకళ కుమ్మరి సరోజ , గాజుల అహల్య పాల్గొన్నారు

# వేలేరు తహసీల్దార్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/వేలేరు :ప్రపంచమహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా వేలేరు మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కోమి ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఎంపిడిఒ లక్ష్మీ ప్రసన్న,మండలవ్యవసాయశాఖఅధికారి కవిత,ఎపిఎం అనిత,ఎపిఒ విజయ,కెజిబివి స్పెషల్ ఆఫీసర్ స్రవంతి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయ,డిటి విశలేశ్వర్‌రెడ్డి,గురుకులపాఠశాల ప్రిన్సిపల్ అజయ్‌కుమార్,ఆర్ఐ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

ప్రజాపక్షం/కమలాపూర్:మహిళలు నాటి నుంచి నేటి వరకు అనేక రంగాలలో అణిచివేతకు గురవుతున్నారని, ప్రస్తుత సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు చేస్తున్నటువంటి కృషి అభినందనీయమని, అందుకు అనుగుణంగా అన్ని రంగాలలో మహిళలు ఎదగాలని కమలాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని కమలాపూర్ మండల కేంద్రంలోని విశ్వ భారతి హైస్కూల్ నందు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ రాణి, కమలాపూర్ వ్యవసాయ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రవీందర్, పాఠశాల పోషకులైన విద్యార్థుల తల్లిదండ్రులను, మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళలలో ఆత్మవిశ్వాసాన్ని పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ అన్నారు. అనంతరం సర్పంచ్ తో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి రవీందర్, పాఠశాల అధ్యాపక బృందానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధుబాబు శశికళ, కరస్పాండెంట్ రాజ్ కుమార్ లావణ్య, ఉపాధ్యాయులు హరికృష్ణ, ప్రవీణ్, రాజ్ కుమార్, రూప, మల్లిక, మమత, రవళి, సరిత తదితరులు పాల్గొన్నారు.

# 'చిత్రాంగివే' వీడియో పాట ఆవిష్కరణ




ప్రజాపక్షం/కమలాపూర్:ఆడపిల్లల ఔన్నత్యాన్ని తండ్రిబిడ్డల ప్రేమను వివరించే చక్కని పాట చిత్రాంగివే అని కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ అన్నారు. కమలాపూర్ మండలం పంగిడిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కళాకారుడు అఖిల్ సర్గన రచించి, పాడిన పాటను అఖిల్ సర్గన యూట్యూబ్ ఛానల్ ద్వారా రూపొందించిన వీడియో సాంగ్ ను కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మట్టిలో మాణిక్యాల లాంటి గ్రామీణ ప్రాంత కళాకారులతో తండ్రి కూతురు ప్రేమను వివరించే చక్కని పాటను రచించి పాడి వీడియో ఆల్బమ్ రూపొందించడం అభినందనీయం అన్నారు. చిత్రాంగివే పాటను అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అఖిల్ సర్గనను ప్రోత్సహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లి సతీష్, చేనుమల్ల రంజిత్, బైరి రాజేష్, భామ్మడ్లపల్లి నిఖిల్, మాటం రాజ్ కుమార్, పబ్బు అశోక్, మంద చరణ్ పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమం

ప్రజాపక్షం/దేవరుప్పుల: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని పాఠశాల ఆవరణలో ప్రత్యేక, పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కొడగాని అనూష నర్సింగరావు హాజరై 99 రోజుల కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ మన చుట్టూ ఉండే పరిసరాలను శుభ్రపరుచుటకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రతి ఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి నజీరుద్దీన్, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ

అనుమతులు లేకుండానే కోళ్ల ఫారమ్ నిర్మాణం

విద్యుత్‌ను అనుమతించిన విద్యుత్ శాఖ అధికారులు

స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పంచాయితీ కార్యదర్శి

ఫోర్జరీ కేసులు చేదించడంలో అధికారులు విఫలం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలంలోని పీచర గ్రామపంచాయితీ కార్యదర్శి కె రాజిరెడ్డి సంతకాన్ని అదే గ్రామానికి చెందిన గొల్లెన రాజయ్య తండ్రి బాలయ్య ఫోర్జరీ చేసి నకిలీ స్టాంపులు సృష్టించి గ్రామ పంచాయితీ నుండి ఫౌల్ట్రీ ఫామ్ నిర్మాణం కోసం ఎన్ ఒసి ఇచ్చినట్లు సంబంధిత నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఓబ్యాంక్‌లో లోన్ తీసుకోవడమే కాకుండా ఫోర్జరీ డాక్యుమెంట్లతో విద్యుత్ శాఖఅనుమతులు కూడా పొందడం జరిగిన సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని పీచర పంచాయతీ కార్యదర్శి కె రాజిరెడ్డి శనివారం తెలిపారు.ఈసందర్భంగా కార్యదర్శి రాజిరెడ్డి మాట్లాడుతూ పీచర గ్రామానికి చెందిన గొల్లెన రాజయ్య తండ్రి బాలయ్య పీచర గ్రామశివారులోని సర్వే నెంబరు 46/A/1/2 Regd 2397/2025 స్థలంలో ఫౌల్ట్రీ ఫామ్ నిర్మించుకొనుటకు గ్రామపంచాయితీ కార్యాలయం నుండి నిరభ్యంతర పత్రము ఇచ్చుట గూర్చి 12/08/2025 దరఖాస్తు చేసినట్లుగా ప్రకటించుకొని 07 05 2025 రోజున ప్రకటన జారీచేసిన తరువాత గ్రామస్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు రానందున షరతులకులోబడి నిరభ్యంతర పత్రము జారీ చేయనైనది అని ధృవీకరణ చేసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా విద్యుత్ ట్రాన్స్ ఫారమ్ మంజూరితో పాటు,ఫౌల్ట్రీ ఫామ్ నిర్మాణం చేసుకోవడం జరుగుతుందని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు.

**ఫోర్జరీ కేసులు చేదించడంలో అధికారులు విఫలం**

గతంలోకూడా సాక్షాత్తు మండలమెజిస్ట్రేట్ అధికారి,గ్రామపంచాయితీ కార్యదర్శి సంతకాలు ఫోర్జరీ చేసిన సంఘటనలపై స్థానిక పోలీస్ స్టేషన్ ఫిర్యాదులు చేసినా అధికారులు ఎవ్వరూ పట్టించుకున్నదాఖలాలు లేవని ఈకేసును కూడా అధికారులు పక్కదారి పట్టిస్తారని మండలంలో బాహాటంగానే చర్చకొనసాగుతోంది. ...విద్యుత్ అధికారుల చేతి వాటం ఉందా.. విద్యుత్ మంజూరి విషయంలో విద్యుత్ శాఖఅధికారులు చేతి వాటం ప్రదర్శించారా..?అనే అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు.ఇంత పెద్దమొత్తంలో కోళ్ల ఫారమ్ నిర్మాణం జరుగుతుంటే నిజనిజాలు తెలుసుకోకుండా అనుమతులు ఎలాఇచ్చారనేది మండలంలో చర్చనీయాంశంగా మారింది

## కలెక్టర్ గారూ.. మాగ్రామానికి నిధులు మంజూరు చేయండి

**ప్రజాపక్షం / వేలేరు :** గ్రామపంచాయితీల అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులు మంజూరుతోపాటుగా ఉపాధిహామీ పథకం లోని నిధులు వేలేరు మండలంలోని పలుగ్రామాలఅభివృద్ధికి నిధులు మంజూరు చేసి మాకమ్మరిపేట గ్రామపంచాయతీకి హనుమకొండ జిల్లా కలెక్టర్ నిధులు ఎందుకు మంజూరు చేయడంలేదని గ్రామసర్పంచ్ జోడుమంతల కిరణ్ శనివారం వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈసందర్భంగా సర్పంచ్ కిరణ్ మాట్లాడుతూ వేలేరు మండలంలోని అన్ని గ్రామపంచాయితీల సర్పంచ్‌ల మాదిరిగానే నేను కూడా నిధులు మంజూరు చేయాలని గ్రామపంచాయితీ పాలక వర్గం తీర్మాణం మేరకు సంబంధిత అధికారులకు లేఖ సమర్పించగా దాదాపుగా అన్నిగ్రామాలకు నిధులు మంజూరు చేసి మాగ్రామానికి నిధులు మంజూరు చేయక పోవడంలోని ఆంతర్యమేమిటని ప్రశ్నించారు.రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లు అందరికీ శిక్షణా తరగతులు నిర్వహించి గ్రామాలను వివిధ నిధుల ద్వారా అభివృద్ధి చేసుకోవాలని తెలిపగా మేముకూడా శిక్షణలో పాల్గొన్నామని అలాగే ఈనెల మార్చి చివరకు ఆర్థిక సంవత్సరం ముగుస్తున్న తరుణంలో నిధులు ఎప్పుడు మంజూరు చేస్తారోనని ఆవేదన వ్యక్తం చేశారు.

## స్త్రీ నిధి క్రమ తప్పకుండా చెల్లించాలి

**ప్రజాపక్షం/నెక్కొండ:**మహిళా సంఘాల ఆర్థిక బలోపేతానికి స్త్రీనిధి లోన్ రీపేమెంట్ విధానం ఎంతో కీలకమని మహిళా సంఘాల మండలాధికారి(ఏపిఎం) కిరణ్ తెలిపారు. స్త్రీనిధి క్రెడిట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ద్వారా మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలను సమయానికి చెల్లించడం వలన మరిన్ని రుణ అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు. స్త్రీనిధి లోన్ రీపేమెంట్‌లో పలు ముఖ్యమైన ప్రయోజనాలు ఉన్నాయని ఏపిఎం కిరణ్ వివరించారు. రుణాన్ని పూర్తిగా సమయానికి చెల్లిస్తే భవిష్యత్తులో పెద్ద మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాగే డిఫాల్ట్ గ్రూపుగా మారకుండా ఉండేందుకు ప్రతి సభ్యురాలు తన బాధ్యతగా క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించాలని సూచించారు. సభ్యుల మధ్య సమిష్టి బాధ్యత ఎంతో ముఖ్యమని ఆయన చెప్పారు. ఒకరు రుణం తీసుకున్న అది మొత్తం సంఘం బాధ్యతగా పరిగణించబడుతుందని, అందువలన పరస్పర సహకారంతో వాయిదాలను చెల్లించడం అవసరమని తెలిపారు. రుణాలను చెల్లించకపోతే భవిష్యత్తులో కొత్త రుణాలు పొందడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. రుణాలను క్రమం తప్పకుండా చెల్లించడం వలన సంఘాలపై విశ్వాసం పెరుగుతుందని, తద్వారా మరిన్ని అభివృద్ధి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అందువలన మహిళా సంఘాల సభ్యులు స్త్రీనిధి రుణాలను బాధ్యతగా వినియోగించుకొని, సకాలంలో వాయిదాలు చెల్లించి ఆర్థికంగా ముందుకు సాగాలని ఏపిఎం కిరణ్ సూచించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేయడం జరిగింది. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా మహిళలకు కుట్టుమిషన్స్ అందించడం జరిగింది. అనంతరం ప్రెసిడెంట్ పూర్ణచందర్ మాట్లాడుతూ దాంశెట్టి శ్రావ్య సోమేశ్వర్ దంపతుల పుత్రిక చైత్ర జన్మదిన సందర్భంగా స్టేషన్‌ఘనపూర్‌కు చెందిన నిరుపేద మహిళ ప్రవంతికి రూ.10500ల విలువగల కుట్టు మిషన్‌ను వారి సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ కర్ణాకర్‌రెడ్డి, క్లబ్ సెక్రటరీ అంచూరి యుగంధర్, సభ్యులు శివప్రసాద్, అక్షయ, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు చేయడం సరికాదు



**ప్రజాపక్షం/తొర్రూరు :** మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమైన కిశోర్‌రెడ్డి, హరిప్రసాద్‌లేనని తాము అంటే వాటికి సమాధానం ఇవ్వకుండా పొంతనలేని ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నం సోమిరెడ్డి, మహంకాళి సోమన్న, మునిగేటి గిరిధర్‌లు అన్నారు. కాంగ్రెస్ నాయకులపై పలుపురి అనుచిత వ్యాఖ్యలపై నిరసిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్న వారికి పార్టీలో స్థానం లేదన్నారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కాకిరాల హరిప్రసాద్, రామసహాయం కిశోర్‌రెడ్డి కారణమయ్యారంటూ తాము చేసిన ఆరోపణలకు సమాధానాలు ఇవ్వకుండా వేరే వారితో ప్రకటనలు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా తప్పులు తెలుసుకొని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిలకు క్షమాపణలు చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ నిబంధనలకు లోబడి పని చేయాలన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి సంపత్, జాటోతు సురేశ్, వేల్పుల వెంకన్న, చెడిపెల్లి శ్రీను, కొండేటి కవిత, వేల్పుల జగదీశ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అనారోగ్య సమస్యల్లో జాగ్రత్తలు పాటించాలి

కలెక్టర్ సత్యశారధ



**ప్రజాపక్షం / నల్లబెల్లి :** గ్రామీణాప్రాంత ప్రజలు అనారోగ్య సమస్యల్లో జాగ్రత్తలు పాటించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారధ అన్నారు . శనివారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక సర్పంచు నాగెల్లి జ్యోతిప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఆరోగ్యశిభిరంలో పాల్గొని మాట్లాడారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యశారధ మాట్లాడుతూ ప్రజలు అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు .జీవనశైలిలో మార్పులుచేసుకోవాలని అందుబాటులో ఉన్న పౌష్టికాహార పదార్థలను తీసుకోవాలని ,పూర్వ కాలంలో పెద్దలు ఎక్కువ శ్రమపడి సీజనబులగా లభించే ఆహార పదార్థలను తీసుకోనే వారని చెప్పారు . పెద్దలను అనుసరించి మనము క్రమ పద్ధతిలో జీవించుటకు ఆహారపు అలవాట్లను మార్చుకోవాలన్నారు . ఈకార్యక్రమంలో జడ్పి సిఈఓ రాంరెడ్డి ,నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి ,వరంగల్ డిఎంహెచ్ఓ సాంబశివ రావు ,డిప్యూటి డిఎంహెచ్ఓ ఐ.ప్రకాష్ ,తహసిల్దార్ ఎం.కృష్ణ ,ఎంపిడిఓ శ్రీనివాస్ ,స్థానిక వైద్యాధికారి ,అచార్య ,వైద్యులు కొంరయ్య ,అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# సామాన్య ప్రజలపై భారాన్ని మోపడమే

**ప్రజాపక్షం/ వరంగల్:** ప్రజా సంక్షేమాన్ని విస్మరించి వంట గ్యాస్ ధరలు భారీగా పెంచడం సామాన్య ప్రజలపై భారాన్ని మోపడమేనని, వెంటనే పెంచిన ధరలు తగ్గించాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు తీవ్రంగా ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ధరలు గత రాత్రి నుంచే అమలులోకి వస్తున్నట్లు ప్రకటించడం దారుణమన్నారు. గృహ వినియోగ సిలిండర్ పై రూ.60లు, కమర్షియల్ సిలిండర్ పై రూ.115లు పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయించడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఈ పెంపుదలతో గృహ వినియోగ సిలిండర్ ధర వెయ్యి రూపాయలకు చేరుతుందన్నారు. కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరగడంతో హోటల్స్‌లో, రెస్టారెంట్‌లో వినియోగదారులకు భారం పడుతుందన్నారు. అమెరికా ఇజ్రాయిల్ దేశాలకు ఇరాన్ దేశానికి మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో క్రూడ్ ఆయిల్ ధరలు పెరిగినందున వంట గ్యాస్ ధరలు పెంచక తప్పలేదని చమురు సంస్థలు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. మోదీ ప్రభుత్వ కార్పోరేట్ శక్తుల అనుకూల విధానాలతో ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలు చుక్కలంటి ప్రజలు పడుతున్న బాధలు వర్ణనాతీతమన్నారు.ధరలను నియంత్రించి ప్రజా సంక్షేమమే ధ్యేయంగాపాలన చేస్తామన్న పాలకుల మాటలు నీటి మీద రాతలైనాయన్నారు. ప్రజా సంక్షేమంపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే మోడీ ప్రభుత్వం చమురు సంస్థలు పెంచిన వంట గ్యాస్ ధరలు ఉపసంహరించుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రంలో మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500 లకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ అందించడంలో పూర్తిగా విఫలమైనదన్నారు. ఇప్పటికైనా వెంటనే అమలు జరిపి మాట నిలబెట్టుకోకుంటే ప్రజల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు.

## కరెన్సీపై అంబేద్కర్ ఫోటో పెట్టాలని కేంద్రానికి లేఖ

**ప్రజాపక్షం/జనగామ :**కరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మున్సిపల్ సమావేశంలో తీర్మాణం చేసి కేంద్రానికి లేఖ రాస్తామని జనగామ మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి అన్నారు. శనివారం అరెస్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు జేరిపోతుల పరశురాం ఆధ్వర్యంలో మార్చి 12న జరిగే ఛలో డిల్లీ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కడకంచి బాలమణి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పోటో కరెన్సీనై పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందు కోసం పరశురాములు చేస్తున్న పోరాటం అభినందనీయమన్నారు. కరెన్సీపై అంబేద్కర్ పోటో ముద్రించకపోవడం అంటే రాజ్యాంగాన్ని విస్మరించడమే అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ పోకల జమున, లింగయ్య, 2వ వార్డు కౌన్సిలర్ రామగల్ల విజయ్, కెరెన్సీపై అంబేద్కర్ పోటో సాధన సమితి నాయకులు పి శ్యామ్, సందన రాహుల్, కె నరేష్, టి సైదులు పాల్గొన్నారు.

## కడియం కృషితో వెంకటాయపాలెం అభివృద్ధి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని అశ్వరావుపల్లి గ్రామ పంచాయితి పరిధిలోని వెంకటాయపాలెంను స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృషితో అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు అన్నారు. శనివారం వెంకటాయపాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ వెంకటాయపాలెంలో అద్దె ఇంట్లో అంగన్వాడి సెంటర్ నడుపుతుండగా కడియం దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అంగన్వాడి సెంటర్ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అలాగే కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం నిధులు విడుదల చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ప్రజలు రేషన్ కోసం అశ్వరావుపల్లికి వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని స్థానికంగానే రేషన్ బియ్యం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో అశ్వరావుపల్లి గ్రామ సర్పంచ్ చైతన్య రాజు, కాంగ్రెస్ జిల్లా నాయులు మహేందర్ రెడ్డి, బుచ్చయ్య, వీహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుమార్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రవిగౌడ్, మాజీ సర్పంచ్ సురేందర్‌రెడ్డి, అంగన్వాడి టీచర్ శారద, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన నాయకులు



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కంసాని బుచ్చిరెడ్డి తల్లి మృతిచెందగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు. పార్టీ వారికి అండగా ఉంటుందన్నారు. పరామర్శించిన వారిలో మండల ఉపాధ్యక్షులు బాలరాజు, తమ్మడపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ సిద్దులు, ఉప సర్పంచ్ నాగరాజు, అబ్బసాయిలు, మధు, కనకరాజు, భవాని, రమేష్, నవీన్, తదితరులున్నారు.

## కాటారంలో కాకా ఫ్యాషన్స్ ప్రారంభం

**ప్రజాపక్షం/కాటారం;**మండలకేంద్రంలో కాకా ఫ్యాషన్స్ బట్టల షాప్ యజమాని పల్లకొండ శ్రీకాంత్ వేదపండితుల ఆశీర్వ చనాలతో శనివారం ఘనంగా ప్రారంభిం చారు.ఈ సందర్భంగా కాకా ఫ్యాషన్స్ యజమాని పల్లకొండ శ్రీకాంత్ మాట్లా డుతూ నూతన ట్రెండ్‌కు అనుగుణంగా హైదరాబద్,చెన్నై,బెంగళూరు ముంబై వం టి నగరాలకు ధీటుగా యువతకోసం నూత న ట్రెండ్‌కు తీసిపోని విధంగా ప్రారంభి చామని అన్నారు.యువత వినియోగించు కోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ తల్లిదండ్రులు సమ్మక్క,సమ్మ య్య,ఆయా సంఘాల అధ్యక్షులు కేతిరి భిక్షపతి,చిర్ర గణేష్,మామిళ్ల సంపత్,రవి శెట్టి రాజేందర్,పిట్టల కేశవులు,అంగిడి ప్రశాంత్,సుల్తాన్ సందీప్,కేతిరి గణేష్, దు గ్యాలసదానందం,గ్రామస్థులుపాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఝాన్సీరెడ్డి

**ప్రజాపక్షం/తొర్రూరు :** మండలంలోని జీ కె తండా గ్రామ సర్పంచ్ బానోతు ఐలమ్మ శ్రీనివాస్ కుమారుడు రాజు వెన్నెల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవ రులనుటిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హ నుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి ఆశీర్వది ంచారు. ఆమె వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, కాం గ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చి రెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు అజ్మీర రమేష్‌నాయక్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎర్ర వెంకటరెడ్డి, బి.రమేష్, విద్యాసాగర్, బిక్షపతి, నరేష్, నాయకులు ఉన్నారు.

## లైసెన్స్‌డ్ సర్వేయర్‌గా అజ్మీర శ్రీను నియమకం

**ప్రజాపక్షం/మరిపెడ:**తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి ద్వారా రైతుల సమ స్యలు పరిష్కరించాడానికి అవసరమైన లైసె న్స్‌డ్ సర్వేయర్ల కోసం నిర్వహించిన అర్హత పరీక్షలో మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఆజ్మీరతండ జీ.పి కి చెందిన ఆజ్మీర శ్రీను విజయం సాధించి,జిల్లా కలె క్టర్ కార్యలయంలో యాబై రోజుల శిక్షణ,మండల తహసీల్దార్ కార్యలయంలో నాలుభై రోజుల శిక్షణ పూర్తి చెసుకోనీ శని వారం జిల్లా కలెక్టర్ కార్యలయంలో కలెక్టర్ స్నేహ శభరీష్ సమక్షంలో ఆడిషనల్ కలె క్టర్ చేతులమీదుగా సర్టిఫికెట్ అందుకు న్నారు.రెండు సంవత్సరాలు సర్వేయర్ గా విదులు నిర్వహించానున్నారు.

# మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడాలి




**ప్రజాపక్షం/ములుగు:**మహిళలు పురుషులతో సమా నంగా పోటీ పడాలని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ అన్నారు. ములుగు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగుల కమ్యూనిటీ హాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ మాట్లాడుతూ మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజ కీయంగా ఎదగాలని, పురుషులతో పాటు మహిళలకు కూడా సమాన హక్కులు ఉన్నాయని, అవి ప్రాథమిక మానవ హక్కులు, విద్య హక్కు, పనిచేసే హక్కు, సమానవే తనం పొందే హక్కు, సమానవేతనం పొందే హక్కు, భద్రత హక్కు ఉన్నప్పటికి ఇంకా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు ఈ ప్రాథమిక స్వేచ్ఛ కోసం పోరాడు తూనే ఉన్నారని, ప్రతి అమ్మాయి పాఠశాలకు వెళ్ళిన ప్పుడు, ప్రతి స్త్రీ భయం లేకుండా పని చేయగలిగినప్పుడు, ప్రతి గొంతుకు సమానంగా విలువ ఇచ్చినప్పుడు మాత్రమే నిజమైన సమానత్వం సాధించబడుతుందని అన్నారు. మహిళల కోసం అనేక చట్టాలున్నాయని, ప్రతి చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఉచిత న్యాయం ఎలా పొందాలో అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, ఆరెపి మిర్యాల శ్వేత, జి సరిత, కె మాధవి, ఆరెపి బి అనూష, సిహెచ్ శ్రీనివాస్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు

పసర ఎస్ఐ తాజుద్దీన్

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**యువతను మత్తు పదా ర్థాల బారిన పడకుండా కాపాడేందుకు పసర పోలీస్ వారి ఆధ్వర్యంలో లారీ డ్రైవర్స్ ఆటో డ్రైవర్స్ డీసీఎం డ్రైవర్స్ మజమానులతో డ్రగ్స్ రోడ్ సేఫ్టీ పై అవగాహన సదస్సు నిర్వహించారు జిల్లా ఎస్పీ కేకేఎన్ సుధీర్ ఆదేశాల మేరకు ములుగు డీఎస్పీ కిషోర్ కుమార్ మార్గదర్శకత్వంలో పసర సీఐ దయాకర్ సూచనలతో పసర ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వ ర్యంలో శనివారం అవగాహన సదస్సు కార్యక్రమం నిర్వ హించారు ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయిని తెలిపారు డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్య ఆరోగ్య సమస్యలు మాత్రమే కాకుండా కుటుం బాలు సమాజం కూడా తీవ్రంగా నష్టపోతాయని అన్నారు యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు క్రీడలు మంచి అలవాట్లు వైపు దృష్టి పెట్టాలని సూచించారు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలి పాఠ శాలలు కళాశాలలు వద్ద అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం యువత తమ భవిష్య త్తును కాపాడుకోవాలని పోలీసులు సూచించారు రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు వాహనదారుల్లో ట్రాఫిక్ నిభందనలపై అవగాహన కల్పించేందుకు ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్ సేఫ్టీ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని అన్నారు ట్రాఫిక్ నిభందనలు పాటించకపోవడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరు గుతున్నాయని తెలిపారు ప్రతి వాహనదారు రోడ్డు భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవ చ్చని చెప్పారు హైవేపై లెఫ్ట్ సైడ్‌లో భారీ వాహనాలు నిలప రాదు మద్యం సేవించి వాహనాలు నడపరాదు ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటిం చాలి ద్విచక్ర వాహనాల పై త్రిబుల్ రైడింగ్ చేయరాదు మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడదు హెల్మెట్ సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి ఈ కార్యక్రమంలో ఎస్ హెచ్ ఓ తాజుద్దీన్ ఎస్సై నాగరాజు ఏ ఎస్సై నరోత్తమ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ రవి నాయక్ లారీ అసోసియేషన్ నాయ కులు శ్రీనివాస్ పసర గోవిందరావుపేట చల్వాయి ఆటో లారీ డీసీఎం డ్రైవర్స్ యజమానులు స్థానిక ప్రజలు యువ కులు వాహనదారులు పాల్గొన్నారు.

# వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** మారుతున్న కాలానికి అనుగు ణంగా రైతులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసా యాన్ని లాభసాటిగా మార్చుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చీకటాయ పాలెం గ్రామంలో ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన రైతు శిక్షణ కేంద్రంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ యూరియా వాడకాన్ని తక్కువ చేసి భూమి సారాన్ని కాపాడుకోవాలన్నారు. అధిక పెస్టిసైడ్స్ వాడ కాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపితే సారవంతమైన భభూమిని వచ్చే తరాలకు అందిం చిన వారమవుతామని చెప్పారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు, డ్రోన్లను రైతులకు యాభై శాతం సబ్సిడీతో అందిస్తుందని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి.రామనర్సయ్య, ఏఈఓలు భరత్‌చంద్ర, వినయ్‌కుమార్, హరిప్రియ, మానస, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు టిఎస్సిపిఎస్సియు వినతి పత్రం



**ప్రజాపక్షం/గూడూరు;** తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యో గులు ఉపాధ్యాయులు దీర్ఘకాల డిమాండ్ అయిన సిపి ఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానం ఓపి ఎస్ అమలు చేయాలని కోరుతూ తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూని యన్ (టీఎస్సిపిఎస్సియు) నాయకులు శనివారం మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కలిసి వినతి పత్రం సమర్పించారు. టీఎస్సిపిఎస్సియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సోనబోయిన రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో యూనియన్ ప్రతి నిధులు ఎమ్మెల్యే కు తమ సమస్యలను వివరిం చారు. ఈసందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 2.6 లక్షల మంది ఉద్యోగులు ఉపా ధ్యాయులు సిపిఎస్ విధానం కారణంగా భవిష్యత్తుపై ఆందోళన చెందుతున్నారని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికార పార్టీ మేని ఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు..రాజస్థాన్ ఛత్తీస్‌గఢ్ జార్ఖండ్ హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఇప్పటికే సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తున్నాయని తెలం గాణలో కూడా అదే విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈఅంశాన్ని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని యూని యన్ నాయకులు ఎమ్మెల్యే ను కోరారు.దీనిపై ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సానుకూలంగా స్పందిస్తూ ఉద్యోగులు ఉపాధ్యాయులు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలి పారు.ఈకార్యక్రమంలో గూడెపు బిక్షపతి చిడిపాక ఐలయ్య ప్రణయ్ ఇమామ్ సునీత సాయి కుమార్ తది తరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల వేతనాలను పంచాయతీ ద్వారానే చెల్లించాలి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పంచాయితి కార్మికుల వేతనాలను పంచాయితి ద్వారానే చెల్లించాలని పంచాయితి కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు కాల్ల ప్రభాకర్ అన్నారు. తమ సమస్యలను పరిష్క రించాలని కోరుతూ పంచాయితి కార్మికులు ఎంపీడీవో కార్యా లయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీవోలకు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 2న జారీ చేసిన మెమోను తక్షణం రద్దు చేయాలని, గ్రామ పంచా యితి సిబ్బందికి ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ప్రతి నెలా గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని, తదితర సమస్యలను పరిష్క రించాలన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు బాబు, నాగయ్య, మండల నాయకులు శ్రీనివాస్, సురేష్, చంద్రశే ఖర్, లలిత, శ్యామల, రాజు, రాజు, సిబ్బంది అంజి, దయాకర్, శ్రీనివాస్, సోమయ్య పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేత

**ప్రజాపక్షం/కాటారం;**మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సస్యయంకృషి సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొట్టె సతీష్ ఆధ్వర్యంలో శనివారం పరీక్ష సామాగ్రి అందజేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులనివిద్యార్థులు పట్టుదలతో చదివి ఉపాధ్యాయులు,తల్లి దండ్రులకు పేరు తేవాలని అన్నారు.విద్యార్థులు దేశానికి పట్టుకొ మ్మలని నృత లక్ష్యాలను నిర్దేశించుకుని భవిశ్యత్తులో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు.పదవ తరగతి వార్షిక పరీక్షలు ఉన్న క్రమంలో విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించామని విద్యార్థులు ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని భవిశ్యత్తును తీర్చి దిద్దు కోవాలని అన్నారు.ఈ సందర్భంగా కొట్టె సతీష్‌కు పాఠశాల ఉపా ధ్యాయులు విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వయం కృషి సభ్యులు సుమన్,సందీప్,బాలరాజు,రాజాబాపు,సం జయ్ పాల్గొన్నారు.

## మహిళలే సమాజ అభివృద్ధికి మూల స్తంభాలు

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**మండల కేంద్రంలోని పసర గ్రామ సర్పంచ్ సుమలత ఉప సర్పంచ్ సంజన అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ హహిళలకు శుభాకాంక్షలు తెలి పారు మార్చి 8 న పురస్కరించుకొని మహిళల సేవలను స్మరించు కుంటూ వారు సందేశం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు కుటుంబాన్ని ముందుకు నడిపించడంతో పాటు విద్య ఉద్యోగం రాజకీయాలు సామాజిక సేవ వంటి అనేక రంగాల్లో మహిళలు ప్రతిభ కనబరుస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడుతున్నా రని అన్నారు మహిళల సాధికారతతోనే సమాజం మరింత అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని తెలిపారు గ్రామ అభివృద్ధిలో మహిళలు భాగస్వామ్యం కావాలని తమ హక్కులు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు మహిళలు ధైర్యంగా ఐక్యంగా ఉండి ప్రతి రంగంలో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పసర గ్రామ మహిళ లందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళల సంక్షేమం కోసం గ్రామ పంచాయతీ ఎప్పటికీ అండగా ఉంటుందని సర్పంచ్ సుమలత ఉప సర్పంచ్ సంజన తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుడు తల్లి మృతికి సంతాపం తెలిపిన బిజెపి నాయకులు



**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మండ లానికి చెందిన కాంగ్రెస్ నాయకులు ఒర్సు బిక్షపతి భాగ్యలక్ష్మీ రాజేందర్ కుటుంబానికి చెందిన ఒర్సు మైసమ్మ అకాల మరణం చెందడం తీవ్ర విషాదకమని స్థానిక బిజెపి నాయకులు తెలిపారు. శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మైసమ్మ ఆత్మకు శాంతి చేకురాలని ప్రార్ధించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను ధైర్యం చెప్పి తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు మెరెడ్డి సురేందర్ అయోధ్య పురం ఉపసర్పంచ్ సాయికుమార్ ముత్యం సురేష్ కప్పల అనిల్ పానుగంటి వీరస్వామి రాములు రాజు తదితరులు పాల్గొన్నారు.

# అబల కాదు 'సబల'.. నవశకానికి నాంది 'మహిళ'

**ప్రజాపక్షం/రామాయంపేట:** కప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ నేడు అంతరిక్షం వరకు అడుగులు వేస్తుంది. విద్యా, వైద్య, రాజకీయ, రక్షణ రంగాలలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారు. అమ్మగా ప్రేమిస్తూనే...అధికారిణిగా శాసిస్తూ అబల కాదు 'సబల' అని నిరూపించడంతో పాటు నవ శకానికి నాంది పలుకుతున్న మహిళామణులపై ''ప్రజాపక్షం'' అందిస్తున్న ప్రత్యేక కథనం. మార్చి 8వ తేది అంతర్జాతీయ మహిళా దినోత్సవం కేవలం క్యాలేండర్‌లో తేది మాత్రమే కాదు అది స్త్రీ శక్తికి లభిస్తున్న సార్వత్రిక గుర్తింపు. సవాళ్లను ఎదుర్కొంటూ శిఖరాలను అధిరోహిస్తూ నేటి మహిళా ప్రస్థానం కేవలం పూలపాన్పు కాదు..వివక్ష, వేదింపులు, సమాన వేతనం లేకపోవడం వంటి సవాళ్లను దాటుకొని ఆమె ముందడుగు వేస్తుంది. కార్పోరేటు సంస్థలకు సీఈవోలుగా వ్యవహరిస్తూనే మరోవైపు స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోంది. నిర్ణయాధికారంలో దేశాధినేతలుగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. క్రీడారంగంలో ఒలింపిక్స్ నుండి క్రికెట్ మైదానం వరకు పథకాల పంట పండిస్తున్నారు. శాస్త్ర సాంకేతిక రంగంలో రాకెట్ 'ఉమెన్'గా రాణించి శాస్త్రవేత్తలుగా ఎన్నో అద్భుతాలు చేస్తున్నారు. అయినప్పటికి చట్టాలు ఎన్ని వచ్చినా మహిళా భద్రత మరియు సమానత్వం అనేది సమాజం చూసే దృష్టిలోనే ఉంటుంది. 'ఆమె'ను కేవలం ఒక కుటుంబ సభ్యురాలిగా కాకుండా సమాన హక్కులున్న పౌరురాలిగా గౌరవించడం ఎంతో అవసరం. కేంద్ర ప్రభుత్వం బేటీ బచావో...బేటీ పడావో పథకం ద్వారా అనేక మార్పులు తెస్తున్నా ఇంకా ముందుకు సాగాల్సిన అవసరం ఉంది. మహిళలకు విద్య ద్వారా సాధికారతను అందించినప్పుడే నిజమైన మహిళా దినోత్సవానికి అర్థం లభిస్తుంది. అమ్మగా, అక్కగా, భార్యగా, స్నేహితురాలిగా అన్ని రూపాల్లోనూ సృష్టికి మూలమైన మహిళను ఆదరిద్దాం. ఆమె ఎదుగుదలకు ఆటంకం కలుగని సమాజాన్ని నిర్మిద్దాం. ప్రతి మహిళలో ఉన్న అపారమైన శక్తిని గుర్తించి ప్రోత్సహించడంతో పాటు ప్రశంసించడమే మనం వారికిచ్చే గొప్ప కానుక.

### మహిళలకు మరింత ప్రోత్సాహం లావణ్య



మహిళలకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ప్రభుత్వాలపై ఉందని రామాయంపేట మున్సిపల్ తొలి మహిళా చైర్‌పర్సన్ గజవాడ లావణ్య అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంచాయతి, మున్సిపల్ ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిందని దీంతో ఎంతో మంది మహిళలు రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు. వంటింటికే పరిమితం కాకుండా ప్రతి రంగంలో మహిళలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. విద్యతోనే అన్ని సాధ్యమవుతాయని ప్రతి ఒక్కరు చదువుకోవాలన్నారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను చిన్నచూపు చూడకుండా ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికి కొన్ని ప్రాంతాల్లో మహిళలపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. విద్యా, ఉద్యోగాల్లో తెలంగాణ ప్రభుత్వం మహిళలకు 33శాతం రిజర్వేషన్లు కల్పించిందని వాటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో నూతనంగా మంజూరైన మహిళా సంఘం భవన నిర్మాణానికి శనివారం గ్రామ సర్పంచ్ నిరుడి తుల్జమ్మ బిక్షపతి చేతిలో మీదుగా భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌ఏఈ మల్లేశం, ఉప సర్పంచ్ నవీన్, వార్డు సభ్యులు ఆంజనేయులు, ప్రవీణ్, భూమయ్య, వరమ్మ, కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీవీఆర్ఐటీ నర్సాపూర్‌లో ఆర్అండ్‌డి షోకేస్ కార్యక్రమం

**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో బీవీఆర్ఐటీ లోని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్ అండ్ డి విభాగం ఆధ్వర్యంలో శనివారం ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ (ఐఐసీ ) సహకారంతో ఆర్ అండ్ డి షోకేస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలోని వివిధ విభాగాలకు చెందిన 600కిపైగా విద్యార్థి బృందాలు పాల్గొని తమ సృజనాత్మక ప్రాజెక్టులు, పరిశోధన ఆలోచనలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ సంగవరపు క్విక్ హీల్ టెక్నాలజీస్ సంస్థ చీఫ్ ప్రోడక్ట్ ఆఫీసర్ డాక్టర్ లలిత్ మోహన్ హజారై విద్యార్థులతో పరస్పరం మట్లాడి వారి సృజనాత్మక ఆలోచనలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ సాంకేతిక నిపుణుల తయారీలో పరిశోధన, ఆవిష్కరణలు, పరిశ్రమ,విద్యాసంస్థల మధ్య సహకారం ఎంత ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ సంజయ్ దూబే లు పాల్గొని విద్యార్థుల పరిశోధన, ఆవిష్కరణలలో చురుకుగా పాల్గొనాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈఆర్ డి షోకేస్ కార్యక్రమం శ్రీ విష్ణు విద్యా సంస్థల చైర్మన్ కె.వి విష్ణురాజు వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్ ల మార్గదర్శకం ప్రోత్సాహంతోనే ఈ కళాశాలలో పరిశోధన ఆవిష్కరణ కార్యక్రమాలు అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులకు తమ పరిశోధనా ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త ఆలోచనలను పంచుకోవడానికి, పరిశ్రమ నిపుణుల నుంచి విలువైన సూచనలు పొందడానికి ఒక మంచి వేదికగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగి విజయవంతంగా ముగిసింది. ఆర్ అండ్ విభాగాధిపతి డాక్టర్ రామస్వామి తో పాటు కళాశాల మేనేజర్ బాపిరాజు, ఏవో సురేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## చెరువులో పడి యువకుడు మృతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** అప్పులు తీర్చలేక మనస్తాపం చెంది యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన అల్లాదుర్గం మండల పరిధిలోని అప్పాజీపల్లి తండాలో శనివారం జరిగింది. ఎస్సై కుటుంబీకుల కథనం ప్రకారం మండల పరిధిలోని అప్పాజీపల్లి తండాకు చెందిన వడితే అనిల్ (27) ఉపాధి కోసం హైదరాబాదులో డ్రైవర్ గా పని చేస్తూ భార్య, కూతురు, కుమారుడుతో జీవనం సాగిస్తున్నాడు. చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ సాగలేక అప్పులు చేయడంతో అప్పుల బాధ ఎలా తీర్చాలో తెలియక ఇటీవల నాలుగు రోజుల క్రితం స్వగ్రామమైన అప్పాజీపల్లి గిరిజన తండాకు చేరుకున్నాడు. నాలుగు రోజులుగా అందరితో కలిసిమెలిసి ఉన్నాడని తండావాసులు తెలిపారు. చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డానని కుటుంబీకుల సమాచారంతో ఎస్సై శంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకున్నాడు.శనివారం తండా సమీపంలోని గిద్దమ్మ చెరువు కట్టపై మృతుని బైకు ఉండడంతో పోలీసులు అనుమానంతో గజఈతగాలతో చెరువులో గాలించగా మృతుడు అనిల్ ను చెరువులో నుండి పైకి తీశారు. మృతుని భార్య గీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శంకర్ వివరించారు.

## ప్రజాపక్షం కథనానికి స్పందించిన,వెటర్నరీ అధికారులు



**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రంలో పశు వైద్యశాలలో డాక్టర్ మణికుమార్ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మూగజీవాల మరణానికి కారణం అవుతున్నాడని మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పాడి రైతులు ఆరోపించారు. ఈ విషయమై గత నాలుగు రోజుల క్రితం ప్రజాపక్షం దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా స్థాయి వెటర్నరీ అధికారులు స్పందించారు. శనివారం నిజాంపేటలోని పశువైద్యశాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ మణికుమార్ తో పాటు పాడి రైతులతో మాట్లాడి ఓ నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని తెలియజేశారు. గ్రామానికి చెందిన పాడి రైతులు డాక్టర్ మణికుమార్ మాకొద్దంటూ నినాదాలు చేస్తూ విచారణకు వచ్చిన వెటర్నరీ అధికారులకు వినతిపత్రం అందజేశారు. పాడి రైతులు తిరుపతి రెడ్డి, రాజిరెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, పరశురాములు, మల్లేశం, పాల్గొన్నారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల ఊరేగింపు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో శుక్రవారం రజక సంఘం ఆధ్వర్యంలో మడిలేశ్వర సీతాలమ్మ కళ్యాణ మహోత్సవం లో భాగంగా మొదటి రోజు అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాల ఊరేగింపు ఘనంగా నిర్వహించారు. రెండవ రోజు ఉదయం గ్రామ దేవతలకు ఆహ్వానం, గణపతి పూజా మహోత్సవం, యజ్ఞం, సాయంత్రం మడలేశ్వర సీతాలమ్మ కుబోనాల తో రెండవ రోజు పూర్తి అయి, మూడవరోజు శ్రీ మల్లేశ్వర సీతాలమ్మ కళ్యాణ మహోత్సవంతో మూడు రోజుల పండగ పూర్తి అవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి శ్రీ మల్లేశ్వర సీతాలమ్మ పండగను నిర్వహించుకుంటామని సంఘ సభ్యులు తెలిపారు. మా కులదైవ దేవతలను కొలుచుకోవడం జరుగుతుందన్నారు. పాడిపంటలు సుభిక్షంగా ఉండి, ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శివశక్తుల ఆటపాటలు గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు రాచకొండ ఎల్లం ఉపాధ్యక్షులు వేణు సంఘ సభ్యులు, పెద్ద శీను, బాలేష్, శ్రీనివాస్, యాదగిరి,రాజు, స్వామి, రవి, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తునికిలో జాతర ఉత్సవాలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ తల్లి జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. శనివారం జాతర ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆలయం వద్ద అగ్నిగుండాలు, వివిధ గ్రామాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు అగ్ని గుండాలు తొక్కారు అనంతరం మహిళలు బోనాలు అమ్మవారికి సమర్పించారు. ఉదయం ఆలయ పూజారులు శివప్ప, రాజేష్, విగ్నేష్ అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అభిషేకాలు చేసి అమ్మవారిని అందంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. సాంప్రదాయ దుస్తులు ధరించిన మహిళలు అందంగా ముస్తాబు చేసిన బోనాలను నెత్తిన పెట్టుకొని డప్పు వాయిద్యాలతో శివసత్తుల పూలకాలతో, ఊరేగింపుగా వచ్చి ఆలయం చు ట్టు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు . భక్తుల సౌకర్యార్థం ఈవో రంగారావు సీనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, గ్రామ పెద్దలు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు, ప్రభాకర్ చారి . తాళ్ల నారాయణ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, హనుమల్ల రాములు, పద్మ బాలాజ్ , పర్వతాలు, మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు సాయ గౌడ్, చల్ల మల్లేశం, అమర్ సింగ్, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, నాయకులు మాణిక్య రెడ్డి, సిహెచ్.మహేందర్ రెడ్డి, చెల్లా కుమార్, ప్రవీణ్ గౌడ్, మాజీ డైరెక్టర్లు, గ్రామ పెద్దలు, యువకులు భక్తజనం పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఉన్నతమైన వ్యక్తిత్వాన్ని చిన్నప్పటినుండే అలవర్చుకోవాలని బసవ తారకం క్యాన్సర్ వైద్యశాల ప్రముఖ వైద్యులు ప్రవీణ్ కుమార్ అన్నారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన విషయ నిపుణులతో సంభాషణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య వక్త గా విచ్చేసి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మంచి అలవాట్లు మంచి జీవితాన్ని నిర్మిస్తాయని అన్నారు. అదే విధంగా కెరీర్ గైడెన్స్ పై చార్టెడ్ అకౌంటెంట్ వంశీధర్ విద్యార్థులకు ఏ కోర్సు, ఏ విధంగా ఎన్నుకోవాలో, కోర్సుల్లో రాణించాలంటే ఏవిధమైన నైపుణ్యాలు ఉండాలో తెలిపారు.

## మహంకాళి క్షేత్రంలో...
### మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/గజ్వేల్:** వార్షిక ఉత్సవాలను పురస్కరించుకొని గజ్వేల్ పట్టణంలోని ప్రముఖ శ్రీ మహంకాళి క్షేత్రంలో శనివారం గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సత్కరించగా, వేద పండితులు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీధర్ రావు, కమిటీ సభ్యులు, నాయకులు నాయిని యాదగిరి, అమర నాగేందర్, రమేష్ గౌడ్, గాడిపల్లి శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, సురేష్, వేద పండితులు నందబాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం / భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ న్యూ మోడల్ పాఠశాలలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ బేర యాదగిరి శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో భాగంగా మహిళా ఉపాధ్యాయులు చిన్నారులతో కలిసి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పాటలు, నృత్యాలు ప్రదర్శిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. .దీంతో పాఠశాల ప్రాంగణం చప్పట్లతో మార్మోగింది.ఈ సందర్భంగా కరస్పాండెంట్ బేర యాదగిరి మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారు.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలి
### కలెక్టర్‌కు వినతి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** తమ గ్రామ సమస్యలు పరిష్కరించాలని సర్పంచ్ పెంజర్ల మమతనర్సింలు ఆధ్వర్యంలో శనివారం జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్‌కు వినతిపత్రం అందజేశారు. తమ గ్రామంలో ఐ ఒల్లేజి సమస్య, పబ్బన్నకుంట కట్టుకాలువ పనులు, సీసీరోడ్లు, భవనాలు మంజూరు చేయాలని ఓరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఉప్పు నూతల సత్యనారాయణగౌడ్, శేఖర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గొల్ల కుమార్, దుర్గారెడ్డి, కుల్ల రమేష్ పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

## జిల్లా ఎస్పి పరితోష్ ఫంకజ్




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కుటుంబం నుండి దేశ అభివృద్ధి వరకు ప్రతి రంగంలో మహిళలకు తమ ప్రతిభను చాలుకుంటున్నారని తెలిపారు. మహిళల భద్రత గౌరవం కోసం జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందని మహిళలపై జరిగే నేరాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మహిళలు ఎటువంటి సమస్యలు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నిర్భయంగా ముందుకు వచ్చినప్పుడే మీకు జరిగిన నేరం తిరిగి పునరావృతం కాకుండా నివారించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో మహిళల భద్రత కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ జిల్లా భరోసా సెంటర్ ద్వారా బాదితులకు తక్షణ సహాయం అందిస్తూ కౌన్సిలింగ్ మెడికో లీగల్ సేవలు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా పెల్టర్ సదుపాయం కల్పించడంతో పాటు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గడిచిన సంవత్సర కాలంలో జిల్లాలో నమోదైన 261 పోక్సో ,అత్యాచార కేసులలో బాదితులకు అన్ని రకాల సేవలు, అందించడంతో పాటు భాదితులకు లీగల్ సపోర్ట్ అందించి న్యాయస్థానంలో సమర్థవంతంగా వాదనలు వినిపించడం ద్వారా 6 మంది నిందుతులకు శిక్ష పడేలా చేసినట్లు తెలిపారు. మహిళలపై .జరుగుతున్న వివిధ రకాల నేరాలను నివారించడానికి వారిలో అవగాహన పెంపొందించడానికి విద్యా సంస్థలు పనిప్రతేశాలలో అవగాహన కానిర్వహించడం జరుగుతుందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో డైల్ 100 ,జిల్లా షీటీం. నెంబర్ 8712565672 ,జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 ను సంప్రదించాలని సూచించారు.

# నేటి నుండి వ్యాధి నిరోధక టీకా పంపిణీ

**ప్రజాపక్షం/ వరంగల్:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన గర్భాశయ ముఖద్వారా క్యాన్సర్ రాకుండా వ్యాధి నిరోధక టీకా (హెచ్ పి వి)14 సంవత్సరాల పైబడి 15 సంవత్సరాల లోబడి ఉన్న బాలికలకు అందించడం జరుగుతుందని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో మొత్తం 9824మంది బాలికలను గుర్తించామని, సోమవారం నుండి వర్ధన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, ఎం జీఎం, సీకేఎం ఆస్పత్రులలో ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తామని, దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వ్యాక్సినేషన్ ప్రారంభించి కొన్ని నెలల తర్వాత రొటీన్ వ్యాక్సినేషన్ గా మారుస్తామన్నారు. అధికారి డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షణ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో ప్రజలలో అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అర్హత కలిగిన వ్యాక్సినేషన్ వేయించి వారిని అనారోగ్యానికి గురి కాకుండా బాధ్యత వహించాలన్నారు.

# విద్యార్థులు.. సేవా భావాన్ని అలవర్చుకోవాలి

## లయన్స్ క్లబ్ మహతి చైర్మన్ డాక్టర్ శైలజ




**ప్రజాపక్షం/గజ్వేల్ ;** విద్యార్థులు సేవాభావం అలవర్చుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ ఎలిశాల శైలజ పేర్కొన్నారు. శనివారం కొడకండ్ల ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ గజ్వేల్ మహతి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం మధునాల శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ గజ్వేల్ మహతి అధ్యక్షురాలు డాక్టర్ ఎలిశాల శైలజ మాట్లాడుతూ విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. పాఠశాల వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉందని, ప్రతి తరగతి గది అందమైన చిత్రాలతో తీర్చిదిద్దడంతో బొమ్మలు మాట్లాడుతున్నట్టుగా అనిపించిందని ప్రశంసించారు. ప్రీప్రైమరీ విద్యార్థుల తరగతి గది, లైబ్రరీ మరియు ప్రొజెక్టర్ వంటి సౌకర్యాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. తాను ఆసుపత్రిలో రోగులను చూడాల్సిన పనిని వదిలి రాగా, వాతావరణం నచ్చడంతో గంటన్నర పాటు గడిపానని చెప్పారు. విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుంటూ, సమయ పాలన పాటిస్తూ, రోజువారీ హోంవర్క్ పూర్తి చేస్తూ ఆటలు తప్పని సరిగా ఆడాలని అన్నారు. పాఠశాల ఉపయోగార్థం బ్లూటూత్ స్పీకర్‌ను కార్పెట్, బిస్కెట్లను అందజేశారు. లయన్స్ క్లబ్ మహతి వైస్ ప్రెసిడెంట్ కీర్తన మాట్లాడుతూ, నేటి బాలలే రేపటి పౌరులు" అని పేర్కొన్నారు. తాను ఇదే పాఠశాలలో చదివినట్లు గుర్తు చేసుకున్నారు. డైరెక్టర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ గురువులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని, అదే గురువులకు మీరు ఇచ్చే గొప్ప బహుమతిగా నిలుస్తుందని అన్నారు. డిస్ట్రిక్ట్ జీఎంటీ కోఆర్డినేటర్ లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ తమ చిన్నప్పట్లో ఇలాంటి సౌకర్యాలు లేవని, కానీ ప్రస్తుతం విద్యార్థులకు అనేక అవకాశాలు ఉన్నట్లు స్పష్టం చేశారు. మీ గురువులు ఎంతో చక్కగా బోధిస్తున్నారని, వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు పొందిన వారికి బహుమతులు అందిస్తానని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గురువులు రహేళ్ల, కల్పన, సాధన, సాయి ప్రియ పాల్గొన్నారు.

# మంగపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**ప్రజాపక్షం /సంగారెడ్డి :** హత్నూర మండలం మంగపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ పి ప్రావీణ్య ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని సంబందిత అదికారులను ఆదేశించారు. లబ్దిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండంలోని ప్రతి గ్రామంలో పూరి ఇళ్లలో నివసిస్తున్న అర్హులైన పేద కుటుంబాలను గుర్తించి వెంటనే ప్రతి పాదనలు సిద్ధం చేసి ప్రభుత్వనికి నివేదికలు పంపించాలని అధికారులను ఆదేశించారు . ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా అర్హులైన లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. గ్రామంలో మంజూరైన ఇండ్ల సంఖ్య నిర్మాణ ధశలు లబ్దిదారుల ఖాతల్లో నిధుల జమ వంటి అంశాలపై పై ఎంపిడిఓ హౌసింగ్ ఏఈలతో సమీక్ష నిర్వహించారు.నిర్మాణంలో ఉన్న ఇండ్లకు పోటోకాప్చరింగ్ వెంటనే పంపాలని ఆదేశించారు. అలాగే స్లాబ్ పనులు పూర్తియిన ఇందిరమ్మ ఇళ్లకు ఏప్రిల్ 2026 వరకు నిర్వహించే సంక్షేమ మహోత్సవాల సందర్భంగా గృహప్రవేశ కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. లబ్దిదారుల తమ స్వంత ఇళ్లలో నివసించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో బాగంగా అర్హులైన లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వేసవి కాలం సమీఫిస్తున్న నేఫథ్యంలో గ్రామాల్లో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామల్లో నీటి వనరులను పరిశీలించి అవసరమైన చోట్ల మరమ్మతులు చేయడం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా కల్పించడం వంటిచర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. అనంతరం హత్నూర మండలం కసాల గ్రామంలోని డిసిఎంఎస్ ,ఎఫ్ ఎస్‌సీ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులకు అందుబాటులో ఉన్న విత్తనాలు ,ఎరువులు ,పురుగుమందుల నిల్వలను పరిశీలించారు. విక్రయాలకు సంబందించిన రికార్డులు ,బిల్లుబుక్స్ స్టాక్ బోర్డు, వివరాలను తనిఖీ చేసి అదికారులను పలు విషయాలను ప్రశ్నించారు.

# మహిళలపై లైగింక వేధింపుల నివారణ చట్టం .. పోష్ యాక్ట్‌పై అవగాహన

## ఇల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ సౌజన్య




**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జిల్లా మహిళా శిశు శాఖ మహిళా సాదికారత కేంద్రం ఆద్వర్యంలో పటాన్చెరు ఐసిడిసి ప్రాజెక్టు పరిధిలో పనిచేసే సిబ్బంది కి పనిచేసే ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేదింపుల నివారణ చల్టం పోష్ యాక్ట్ పై అవగాహన కార్యక్రమం ఈ రోజు ఘనంగా నిర్వహించారు. మహిళలకు సురక్షితమైన పని వాతావరణం కల్పించడం ,సంబందిత చట్టాలపై అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా లీగల్ సర్వీసెస్ ఆథారిటీ సెక్రటరీ సౌజన్య మాట్లాడుతూ మహిళలపై లైగింక వేదింపులు చట్టపరంగా తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. పని చేసే ప్రదేశాలలో మహిళలకు భద్రత కల్పించడం ప్రతి సంస్థ భాద్యత అని ఆమె తెలిపారు. పోష్ యాక్ట్ అమలులో భాగంగా ప్రతి కార్యాలయంలో అంతర్గత పిర్యాదు కమిటీ ఉండాలి అని అలాగే పాక్సో యాక్ట్ ద్వారా బాలలపై జరిగే లైగింక నేరాలకు కఠినమైన శిక్షలు విధించబడుతున్నాయని వివరించారు. డోమెస్టిక్ వెలెన్స్ యాక్ట్ ద్వారా కుటుంబంలో మహిళలకు ఎదుర్కొనే హింసకు చట్టపరమైన రక్షణ లబిస్తుందని తెలిపారు. ఎలాంటి అన్యాయం జరిగినా మహిళలు భయపడకుండా చట్టపరమైన సహాయం పొందాలని జిల్లా న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉందని ఆమె పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంపొందిచుకోవడం ద్వారా సమాజంలో మరింత దైర్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా మహిళా శిశు వికలాంగులు ,వయోవృద్దుల సంక్షేమ శాఖ జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి మాట్లాడుతూ పనిచేసే ప్రదేశాలలో మహిళలు ఎదుర్కొన లైగింక వేదింపులకు నివారించడంలో పోష్ యాక్ట్ పాత్ర పోసిస్తుందని తెలిపారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా ఘనంగా నిర్వహించారు. ఛైర్‌పర్సన్ శ్రీమతి చందన రవీందర్ అధ్యక్షతన, మున్సిపల్ కమిషనర్ వెంకట్ గోపాల్ ఆధ్వర్యంలో మహిళలను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళలు కుటుంబ వ్యవస్థతో పాటు సమాజ నిర్మాణంలో కూడా కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని, మహిళలు అన్ని రంగాల్లో ముందంజలో నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలలో మహిళలకు సమాన అవకాశాలతో పాటు మహిళల సాధికారతకు కృషి చేస్తున్నదని, పట్టణాభివృద్ధి కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యం ఎంతో అవసరమని చెప్పారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు కూడా సహకరించాలని కోరారు. వైస్ చైర్మన్ పద్మ భాయి నర్సింగరావు, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, మహిళా సిబ్బంది, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

**కొండాపూర్ :** జాతీయ మహిళా దినోత్సవాన్ని పురుస్కరించుకొని కొండాపూర్ మండల పరిదిలోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో టీచర్ ఆరుణ ఆద్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అంగన్వాడి కేంద్రంలో ఆటపాటలతో చిన్నారులతో కలిసి ఉత్సాహంగా సంబురాలను జరుపకున్నారు. ఆటలలో గెలుపొందిన వారికి అంగన్వాడీ టీచర్ అరుణ బహుమతుల ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ అరుణ తోపాటు గ్రామ ఉప సర్పంచ్ బంటు ప్రియాంక అంగన్వాడీ సిబ్బంది చిన్నారులు మహిళలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

## మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**ప్రజాపక్షం/గజ్వేల్:** బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. రంగంపేట్ కు చెందిన పార్టీ కార్యకర్తలు మంగలి శ్రీనివాస్ కిడ్నీ సంబంధిత వ్యాదితో మృతి చెందగా, ఏఎంసి మాజీ చైర్మన్ మదాసు శ్రీనివాస్ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతి పట్ల ప్రగాఢ సానుభూతితో పాటు సంతాపం వ్యక్తం చేశారు. అదేవిదంగా అదే గ్రామానికి చెందిన వడ్ల నర్సింహాచారి గుండెపోటు తో మృతిచెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి ఇరు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సింగాటంకు చెందిన వంజరి పోచయ్య మరణించగా, కుటుంబ సభ్యులు ప్రభాకర్, ప్రసాద్ లను పరామర్శించారు. చిన్న అరెపల్లికు చెందిన నాంపల్లి మల్లయ్య గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబాలని సైతం పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. వారి వెంట నేతలు మధుసూదన్ రెడ్డి, రమేష్ గౌడ్, అహ్మద్, రంగంపేట్ సర్పంచ్ నాగరాజు, దుర్గ రెడ్డి, కర్నాకర్ రెడ్డి, స్వామి, మనోహర్, సయ్యద్, మల్లేశం, నరేష్, ప్రహ్లాద్, షాదుల్ పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని నిరంతరం శ్రమించాలి

## జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** ఐదు నెలల శిక్షణలో పొందిన నైపుణ్యాలను ఆసరాగా చేసుకొని ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని వాటి సాదన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. శనివారం సంగారెడ్డి లోని బిసి స్టడీ సర్కిల్ లో సివిల్స్ ,గ్రూప్, ఆర్ఆర్బీ,బ్యాంకింగ్ , పరీక్షలకు శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు తన నిధులతో ఉచితంగా స్టడీ మెటిరియల్ ను కలెక్టర్ అందజేశారు. నోటిపికేషన్లు ఏప్పుడు వస్తాయి తెలియదు. కాబట్టి విద్యార్థులు శిక్షణలో పొందిన జ్ఞాననానికి అదనపు జ్ఞాన సముపార్జన కోసం స్టడీ మెటిరియల్ దోహదం, చేస్తుందన్నారు. తమ సమయాన్ని వృదా చేయకుండా నోటిఫికేషన్ వచ్చిన ప్రతి పరీక్ష కు హాజరై తమ జ్ఞానాన్ని పెంపొందించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సూచించారు. జిల్లా బీసీ సంక్షేమ అధికారి బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక గ్రావెల్ రవాణాపై కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య

**ప్రజాపక్షం /సంగారెడ్డి :** జిల్లాలో అక్రమంగా ఇసుక ,కంకర , గ్రావెల్ రవాణాను కట్టుదిట్టంగా నియంత్రించి భాద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.పావీణ్య అధికారులను ఆదేశించారు. వాల్టా చట్టంతో పాటు మోటారు వాహనాల చట్టాన్ని పగడ్బందిగా అమలు చేయాలని సూచించారు. శనివారం సంగారెడ్డి సమీకృత కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రెవెన్యూ ,పోలీసు ,మైనింగ్ ,భూగర్భజల శాఖ అధికారులతో అక్రమ ఇసుక గ్రావెల్ రవాణా నివారణపై చర్చించారు. జిల్లాలో వాల్టా చట్టం అమలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అవగాహన భూ భారతి , దరఖాస్తుల పరిష్కారం ఎస్ఐఆర్ నమోదు అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో ఇసుక కంకర అక్రమ రవాణాపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రెవెన్యూ పోలీస్, మైనింగ్ శాఖలు సంయుక్తంగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణాలో పాల్గొనే వాహనాలను సీజ్ చేసి మోటార్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. పిట్లర్ సౌండ్ అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సహజ ఇసుకకు బదులుగా కృత్రిమంగా ఇసుక తయారు చేసే విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఇసుకను నిర్ణీత ధరలకే అందిస్తోందని దీనిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. నారాయణ ఖేడ్, జోగిపేట, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సాండ్ అజార్ల ద్వారా ఇసుకను నిర్ణీత ధరలలో అందిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ, ఇండ్ల నిర్మాణానికి జిల్లాలో ఇసుక కొరత లేదని స్పష్టం చేసిన కలెక్టర్



కృతిమ కొరత సృష్టించే ప్రయత్నాలు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రైవేట్ నిర్మాణాలకు అవసరమైన ఇసుక గ్రావెల్ వినియోగానికి తప్పని సరిగా ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని సూచించారు. మొరం ,గ్రావెల్ తవ్వకాలపై సాంకేతికంగా తనిఖీలు నిర్వహించ తవ్వకాలు వివరాలు పరిశీలించాలని తెలిపారు. ఇప్పటి వరకు నమోదు చేసిన అక్రమ రవాణా కేసుల వివరాలను సమర్పించాలని అదికారులను ఆదేశించారు.

# ఇంటి ముందు ఆకట్టుకునేలా వివిధ రకాల మొక్కలతో ఆకర్షణ

### తవిటి తిరుపతికి పలువురు అభినందనలు

**నడికూడ / ప్రజాపక్షం:** హనుమకొండ జిల్లా నడికూడ మండలం వరికోలు గ్రామం (గుణకపల్లి) అమ్లెట్ గ్రామానికి చెందిన తవిటి తిరుపతి ముదిరాజ్ వయసు 40 సంవత్సరాలు వృత్తి వ్యవసాయం చదువు రెండో తరగతి అయినా ప్లాస్టిక్ బాటిల్ల సహాయంతో మొక్కల పెంపకం చేయడం అందర్నీ ఆలోచన చేసే విధంగా విన్నూత్న ప్రయోగం చేశారు. మొక్కల పెంపకం పట్ల పైన తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు,ఆ ఇంటికి అందం తెచ్చే విధంగా ఉంది.తిరుపతి ఇంటి ముందు ప్లాస్టిక్ బాటిల్లను డిజైన్ గా చేసి అందులో వివిధ రకాల మొక్కలను నాటి వాటిని సంరక్షిస్తున్నారు.పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని వాటిని కాపాడితే అవి మనల్ని రక్షిస్తాయని చల్లని వాతావరణ ఉండేలా చేసే,ఇంటిని మంచి డెకరేషన్ లాగా తయారు చేశారు.అందరు ప్లాస్టిక్ బాటిల్లను వాడిన తరువాత ఎందుకు పనికిరాని బయట పడేస్తారు,కాని దీనికి భిన్నంగా ఉపయోగకరంగా ఉంటుందని తవిటి తిరుపతి ముదిరాజ్ నిరూపించారు.ప్లాస్టిక్ బాటిలలో మట్టిని నింపి మొక్కలను నాటి వాటికి ప్రతిరోజు నీరు పోస్తూ మొక్కలను సంరక్షిస్తున్నారు.పర్యావరణ సమతుల్యత కు మొక్కలు అవసరమని,మొక్కలు ఆహారాన్ని,ఆ ఆక్సిజన్ ను అందిస్తుందని ఆలోచనతో ప్లాస్టిక్ బాటిల్ లలో మొక్కలను సంరక్షిస్తున్నారు,ప్లాస్టిక్ బాటిల్లలో మొక్కల సంరక్షణ చేయడం పట్ల పలువురికి ఇంటి ముందు అందరూ ఇలా చేసుకోవాలని ప్రేరేపించినట్లుగా ఉందని,మంచి కార్యక్రమం చేసారని,గ్రామ సర్పంచ్ దొగ్గెల కుమారస్వామి, ఉపసర్పంచ్ మోర్తాల భుజంగరావు,గ్రామస్తులు పలువురు తిరుపతి ముదిరాజ్ ని అభినందించారు.

### మొక్కల పట్ల ప్రజలకు అవగాహన

వరికోల్ గ్రామంలో ప్రజలకు మొక్కలపట్ల వాటి ఆవశ్యకత పట్ల అవగాహన కల్పిస్తున్నాం మొక్కల ద్వారా అవి చెట్లుగా మారి మనకు నీడనిస్తాయి, స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తాయి,మొక్కలు చెట్లు మానవ మనుగడకు దోహదపడుతుంది,నేలకోతను నివారించి వాతావరణాన్ని అవతుల్యం చేస్తాయి.ప్లాస్టిక్ బాటిల్లతో మొక్కలను పెంచడం వినూత్న పద్ధతి చేసిన తవిటి తిరుపతి ముదిరాజ్ ను అభినందిస్తున్నా వారిని ఆదర్శంగా తీసుకొని మొక్కలను పెంచాలని వరికోల్ గ్రామ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తూ తోడ్పాటు అందించాలని కోరుతున్నానని తెలిపారు.

### మొక్కలను సంరక్షించడం నా బాధ్యత..

పనికిరాని ప్లాస్టిక్ బాటిల్ లతో మొక్కల పెంపకాన్ని



తయారు చేయడం నాకు సంతోషంగా ఉంది.మా గుణకపల్లి గ్రామంలో రెండవ తరగతి చదివాను,నాకు 40 సంవత్సరాల వయసు మా గ్రామంలో వ్యవసాయం చేస్తుంటాను,వ్యవసాయమే నాకు జీవనాధారం,మొత్తం 30 ప్లాస్టిక్ బాటిల్లలో అందులో సుమారు 10 రకాల మొక్కలను పెంచాను, చిన్నప్పటి నుండి మొక్కలపై ప్రత్యేక శ్రద్ధ నాకు,మొక్కల పెంపకంపై దృష్టి సారించి మొక్కలు చెట్లు గా తయారై మనకు స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది,మొక్కలను నాటి సంరక్షించాలని నా ఆలోచన వాటికి అనుగుణంగా మా ఇంటి ముందు ప్లాస్టిక్ బాటిలలో వివిధ రకాల మొక్కలతో తయారు చేశాను,భవిష్యత్తులో మరిన్ని మొక్కలను తెచ్చి అహ్లాదకరంగా తీర్చిదిద్దుతాను,చిన్న పార్క్ లాగా తయారు చేస్తాను, మొక్కలను పెంచి సంరక్షించాలని కోరుతున్నానని తెలిపారు.

# రంజాన్ ముస్లింలకు ఎంతో పవిత్రం

**ప్రజాపక్షం /జనగామ :** రంజాన్ మాసం ముస్లీంలకు ఎంతో పవిత్రమైందని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. జనగామ ముస్లిం డెవల్మెంట్ కమిటి అధ్యక్షులు, న్యాయవాది మహ్మద్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో జామియా మసీదులో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. రంజాన్ ఎంతో పవిత్రమైందని, ముస్లీంలు ఎంతో భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేయడంతో పాటు ఉపవాస దీక్షలు చేస్తారన్నారు. ఒక మనిషిని దేవుడికి దగ్గర చేసే మాసమే రంజాన్ మాసం అన్నారు.మార్కెట్ కమిటి ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, జనగామ ఎస్‌హెచ్ఓ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐ భరత్‌కుమార్, కౌన్సిలర్లు లోకమంత్‌రెడ్డి, చెంచారపు కరుణాకర్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, ముస్తహీద్దున్, అజారుద్దీన్, జహీరుద్దీన్, అలీముద్దీన్, ఎండి రాపే మతిన్, అబ్దుల్ మన్నార్ రజి పాల్గన్నారు.



# దేవుడి సొమ్ము దేవుడికే ఖర్చు చేయాలి

### వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ వెంకటయ్య

**వర్ధన్నపేట/ప్రజా పక్షం:** దేవాలయాల అభివృద్ధికి భక్తులు భక్తిశ్రద్ధలతో సమర్పించే కానుకలను వ్యక్తిగత విందులు, వినోదాలకు మళ్లించడం అక్షరాలా దేవుడి సొమ్మును అపహరించడమేనని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మండిపడ్డారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్రీయాల గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున దేవాలయ కమిటీ అక్రమాలపై ఆయన శనివారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ, కట్రీయాల మల్లన్న ఆలయ కమిటీ ఏర్పాటులోనే తీవ్రమైన అక్రమాలు జరిగాయని ఆరోపించారు. గ్రామ కార్యదర్శి లేని సమయంలో పంచాయతీ కార్యాలయంలోకి చొరబడి, ప్రభుత్వ అధికారి వేయాల్సిన రౌండ్ సీల్ ను ప్రైవేట్ వ్యక్తులు తమ స్వంత కాగితాలపై వేసుకోవడం చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. సర్పంచ్ ఎటువంటి అధికారిక తీర్మానం చేయకుండానే ఈ కమిటీని ఎలా ఏర్పాటు చేస్తారని ఆయన ప్రశ్నించారు. జాతర ఆదాయంపై గ్రామస్తులు లెక్కలు అడగగా, కమిటీ చైర్మన్ చెవ్వల్ల స్వామి, సభ్యులు దుర్భాషలాడటం అన్యాయమన్నారు. పత్రికల్లో వార్తలు రావడంతో వారు విడుదల చేసిన లెక్కలు చూసి భక్తులు విసికిపోతున్నారని తెలిపారు.ఆదాయం రూపాయలు 90,418,ఖర్చులు రూపాయలు 1,05,660,లోటు రూపాయలు 15,242 గా చూపారు.ఈ ఖర్చుల్లో కారు కిరాయి రూపాయలు 6,700, పెట్రోల్ రూపాయలు 750, డీజే రూపాయలు



5,000, గ్రామ సిబ్బంది కూలీ రూపాయలు 1,400, పోలీస్ స్టేషన్ పేరిట రూపాయలు 3,800 ఖర్చు చూపించడంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడి ప్రాంగణంలో డీజే ఎందుకు? పోలీస్ స్టేషన్ ఖర్చుల పేరిట చూపిన సొమ్ము ఎక్కడికి పోయింది? దేవుడి సొమ్ముతో మేడారం వెళ్లి విందులు చేసుకోవడం ఏ సంప్రదాయం? అని నిలదీశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి, అధికారి ముద్రను దౌర్జన్యంగా వాడి, భక్తుల నమ్మకాన్ని వమ్ము చేసిన కమిటీ చైర్మన్, సభ్యులు, వారిని ప్రోత్సహించిన సర్పంచ్‌పై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై ఈ నెల 5వ తేదీన పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ, కేసు నమోదులో జాప్యం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి బాధ్యులపై కేసులు నమోదు చేయాలని వెంకటయ్య కోరారు.

# సర్పంచ్‌లను సన్మానించిన ముదిరాజ్ మహాసభ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్‌లుగా ఎన్నికైన ముదిరాజ్ కులస్తులు గట్టికల్ గ్రామ చెవ్వ హేమలత కాశీనాథం, కొండాపురం సర్పంచ్ కనుకుంట్ల మంజుల అశోక్, మొరిపిరాల గ్రామ ఉప సర్పంచ్ కుక్కల మహేందర్‌ను శనివారం ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ముదిరాజ్ మహాసభల మండలాధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిద్దిపేట మాజీ కౌన్సిలర్ పెసర రాజు శాలువాలతో సన్మానించారు. పెసర్ల రాజు మాట్లాడుతూ రాజకీయ చైతన్యం ముదిరాజుల్లో ఇంకా రావాలని, చాలా మంది ముదిరాజ్ బిడ్డలు రాజకీయంగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పులి సదానందం, చిరంజీవి, గుంటుక యాకయ్య, జంగిలి నరేష్, ముద్రబోయిన సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# సంకేపెల్లి రాజమల్లారెడ్డి నేత్రాల దానం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** శనివారం ఏకశిలా పార్క్ ప్రాంతానికి చెందిన రిటైర్డ్ పోలీస్ అధికారి సంకేపెల్లి రాజమల్లారెడ్డి (95) మరణించగా వారి కుమారులు ప్రముఖ వైద్యులు వెంకట్రాం రెడ్డి, డాక్టర్ రమ లు మృతిని కోరికపై నేత్రాలను దానం చేశారు. తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల అసోసియేషన్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించి ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి పంపడం జరిగింది. భౌతికంగా మరణించిన శాశ్వతంగా ఇద్దరికీ చూపు అందించిన రాజ మల్లారెడ్డి ధన్యజీవిని అసోసియేషన్ బాధ్యులు పెళ్లి ఉపేందర్రెడ్డి, పరికపండ్ల వేణు, అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జెన్నారెడ్డి జనార్దన్ రెడ్డి, ప్రముఖ సామాజికవేత్త సంస్థ ఉపాధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తపాసుపల్లి, గౌరవెల్లి ప్రాజెక్టుకు త్వరగా భూసేకరణ పూర్తి చేయాలి

### రాష్ట్ర భూసేకరణ కమిషనర్ శివకుమార్ నాయుడు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** దేవాదుల ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లాలో పెండింగ్‌లో ఉన్న తపస్‌పల్లి బ్యారేజీ భూసేకరణ, గౌరవెల్లి ప్రాజెక్టు పెండింగ్ భూసేకరణ త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర భూసేకరణ ఆర్అండ్ఆర్ కమిషనర్ శివకుమార్ నాయుడు సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ హైమావతి, సిద్దిపేట, గజ్వేల్. హుస్నాబాద్ ఆర్డీఓలు సదానందం, రాంమూర్తి, చంద్రకళతో సమావేశమై జిల్లాలో పెండింగ్ భూసేకరణపై సమీక్షించారు. ఈసందర్భంగా శివకుమార్ నాయుడు మాట్లాడుతూ ఇరిగేషన్ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేసి పంటపోలాలకు నీటిని సరఫరా చేసి రైతుకు మేలు చేయాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉందన్నారు. దానిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ పెండింగ్ భూసేకరణపై ప్రభుత్వం దృష్టిసారించిందన్నారు. దేవాదుల ప్రాజెక్టులో భాగంగా సిద్దిపేట జిల్లాలో నిర్మిస్తున్న తపాసుపల్లి బ్యారేజ్‌కు అవసరమైన పెండింగ్‌లో ఉన్న భూమిని అలాగే హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసి గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న భూసేకరణ త్వరగా పూర్తి చేసి ఆయా నిర్మాణాలను త్వరగా పూర్తయ్యేలా చూడాలని జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

# హైకోర్టు జడ్జీలను కలిసిన జిల్లా కలెక్టర్ కె.హైమావతి

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** హైకోర్టు జడ్జీలను సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి సిద్దిపేట పట్టణంలోని హరిత మినర్వా హోటల్‌లో శనివారం మర్యాపూర్వకంగా కలిశారు.రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా కోర్టు నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమానికి వెళ్తున్న సంధర్భంగా హైకోర్టు జడ్జీలు జస్టిస్ ఎన్.తుకారాంజి,జస్టిస్ లక్ష్మణ్,ఒస్టిస్ వేణుగోపాల్,జస్టిస్ పుల్లా కార్తీక్,జస్టిస్ శ్రీనివాస్ రావు,జస్టిస్ ఎం.నర్సింగరావులను జిల్లా జడ్జి సాయి రమాదేవి,అదనపు జడ్జి జయప్రసాద్‌లతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు.

# ఎస్ఆర్ఆర్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సెమినార్ హాలులో ఘనంగా నిర్వహించారు. మహిళల సాధికారత ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్రను గుర్తించాలన్నారు. రోజాస్ గ్రూప్ ఆఫ్ ఇండస్టరీస్ స్థాపకురాలు, మేనేజింగ్ డైరెక్టర్ సాకా శైలజ ముఖ్య అతిధిగా హాజరై మహిళలు లక్ష్యాల సాధనలో ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు.

## ఆరోపణలు చేయడం సరికాదు



**ప్రజాపక్షం, తొర్రూరు :** మున్సిపాలిటీ, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమికి కారణమైన కిశోర్‌రెడ్డి, హరిప్రసాద్‌లేనని తాము అంటే వాటికి సమాధానం ఇవ్వకుండా పొంతనలేని ఆరోపణలు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెన్నెం సోమిరెడ్డి, మహంకాళి సాయిమల్లు, మునిగేటి గిరిధర్‌లు అన్నారు. కాంగ్రెస్ నాయకులపై పలువురి అనుచిత వ్యాఖ్యలపై నిరసిస్తూ శనివారం డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడుస్తున్న వారికి పార్టీలో స్థానం లేదన్నారు. మున్సిపల్, పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి కాకిరాల హరిప్రసాద్, రామ సహాయం కిశోర్‌రెడ్డి కారణమయ్యారంటూ తాము చేసిన ఆరోపణలకు సమాధానాలు ఇవ్వకుండా వేరే వారితో ప్రకటనలు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. మడిపెల్లిలో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు విద్యాసాగర్ పాల్గొనడడమే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి సంపత్, జాటోతు సురేశ్, వేల్పుల వెంకన్న, చెడిపెల్లి శ్రీను, కొండేటి కవిత, వేల్పుల జగదీశ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత

### పర్కజల్ తండ జిపి లో నర్సరీ విజిట్ చేసిన సర్పంచ్ కొండయ్య

**ప్రజాపక్షం/మరిపెడః** నర్సరీ లో పెంచుతున్నా మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరు అందించాలనీ సర్పంచ్ బానోతు.కోండయ్య అన్నారు.శనివారం అయన మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం పర్కజాల నేతవత్ తండ జి.పి పరిదిలోని నర్సరీని సందర్శించారు.మొక్కలను, ఉపాధి హామి పనులను పరీశీలించారు.నర్సరీలో పెరుగుతున్నా మొక్కల వివరాలను ,వాటి నిర్వహణను అడిగి తెలుసుకున్నారు .జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవలన్నారు.

## ఘనంగా ఆంతర్జాతీయ మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** ఆంతర్జాతీయ మహిళా దినోత్పవం సందర్బంగా శనివారం హుస్నాబాద్ పట్టణంలో మహావీరయోగ శిక్షణ శిబిరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా శిక్షణ కురాలు లేని ఆనితరెడ్డి వివిధ వృత్తుల్లో నైపున్యం ఉన్న మహిళలకు ఘనంగా సన్మానించారు. ముఖ్యాతిధిగా మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి కొమురయ్య పాల్గోని మాట్లాడుతూ నేడు మారుతున్న కాలనుగుణ ప్రతి మహిళలు ఐఏ ఎస్ , ఐపిఎస్, విద్య, వైద్య, వైమానిక రంగాతో పాటు రాజకీయల్లో దూసుకుపోతున్నరని ఆన్నారు. చేపడుతున్న వివిధ రంగాల్లో గ్రామలో కల్పిస్తున్న ప్రతి ఆవకాశంను నేటి మహిళలు కుని ,చేపడుతున్న పాల్గోని చైతన్యవంతులు కావాలని సూచించారు.

## యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి

### కాకతీయ విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ నారాయణ




**ప్రజాపక్షం, తొర్రూరు :** మారుతున్న కాలానికిఅనుగుణంగా విద్యార్థులు, యువత చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని కాకతీయ విశ్వవిద్యాలయం ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ ఈసం నారాయణ అన్నారు. శనివారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బొలగాని రాములు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ సమావేశాలతో విద్యార్థుల్లో లీడర్‌షిప్ క్వాలిటీస్, సమాజంలో కొనసాగుతున్న పరిణామాలపై మరింత అవగాహన వస్తుందన్నారు. భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఇచ్చిన అంశంపై మూడు నిమిషాలు అనర్గళంగా మాట్లాడిన వారిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి మాట్లాడుతూ వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ సమావేశం విద్యార్థులకు గొప్ప వరమన్నారు. విద్యార్థి దశలో ఉంటే ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన విద్యార్థుల్లో ఉన్న భయం, ఆందోళన, స్టేజీపియర్ వంటివి తొలగిపోతాయన్నారు. చదువుతో పాటు రాజ్యాంగం పార్లమెంట్ వంటి వాటిపై మరింత అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో ముఖ్య నాయకులుగా ఎదగటానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. అనంతరం ఉపన్యాస పోటీలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందించి అభినందించారు. కార్యక్రమానికి ముందు విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ జిల్లా సమన్వయకర్త మర్సకట్ల అనిల్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ పొలిటికల్ సైన్స్ డాక్టర్ వి.రాజేందర్, నేషనల్ యూత్ అవార్డు గ్రహీత డాక్టర్ మధు, అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ హిస్టరీ డాక్టర్ ఎం.రెడ్డప్ప, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ మోహమ్మద్ అర్జున్‌అలీ, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ సుజాత, డాక్టర్ వాల్యానాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శాంతికుమార్, అధ్యాపకులు డాక్టర్ పార్వతి, డాక్టర్ సునీల్, డాక్టర్ అంజుఆరా, రవీందర్‌రెడ్డి, కృష్ణవేణి, వెంకన్న, విజయ్, రాధిక, రజిత, అధ్యాపకేతర విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలను ఆగౌరపరుస్తున్న కమిషనర్‌ను బదిలీ చేయాలి



**ప్రజాపక్షం / హుస్నాబాద్ :** స్నాబాద్ మున్సిపల్ కార్యాలయంకు వివిధ పనుల నిమిత్తం కార్యాలయంకు వచ్చె పట్టణ వాసులకు గంటల కొద్ది నిలబడి తమ సమస్యను చెప్పుకునే పరిస్థితి ఏర్పడిందని ప్రజలను అగౌరపరిచే కమీషనర్‌ను వెంటనే బదిలి చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ ఆధికార ప్రతినిధి ఐలేని మల్లికార్జున్ రెడ్డితోపాటు కౌన్సిలర్లు గాదెపాక రవిందర్, బొల్లి శ్రీనివాస్ , బి ఆర్ ఎస్ పట్టణ ఆద్యక్షుడు ఆన్వర్‌పాషా, మాజీ జడ్పిటీసీ బీలునాయక్ సారయ్య, వికాస్ యాదవ్,తోకలిసి మేనేజర్ సంపత్‌రావుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత ఏడాదిగా ప్రజాప్రతినిధులు లేక పోవడంతో కమీషనర్ తన ఇష్ట రాజ్యాంగా వ్యవహరిస్తున్నడని ఆరోపించారు. తమ సమస్యలను చెప్పుకునేందు వచ్చె ప్జలకు కనీసం వారు కూర్చోని తమ సమ్యలను విన్నవించుకుందమని వస్తే వారికి కుర్చిలు కూడ లేకుండ చేస్తున్నడని గంటల తరబడి నిలబడి విన్నవించుకునే పరిసితిస్థిఏర్పడిందని ఆగ్రహించారు. ప్రజాపలన ఆని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఈ విధంగానే అగౌరపరచమని చెప్పారా అని ప్రశ్నించారు. పట్టణంలో జరుగుతున్న ఆనేక ఆభివృద్ధి పనులపై లక్షల రూపాయలు పన్నుల కడుతున్న ప్రజలకు గౌరవం ఇవ్వకుంటే మరి ఇంక ఎవ్వరికి కుర్చిలు వేస్తారని నిలదీశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కల్పించుకుని వెంటనే కమీషనర్‌కు బదిలీ చేసి పట్టణ ప్రజలకు గౌరవించే ఆధికారిని నియమించుకోవాలని డిమాండ్ చేశారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన సర్పంచ్

**ప్రజాపక్షం/బెజ్జంకి:** గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేస్తామని సర్పంచ్ బైర మానస రాజేందర్ అన్నారు.శనివారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో ఎమ్‌జీఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు 8 లక్షల వ్యయంతో అంగన్వాడీ కేంద్రం,ఎస్‌టీ కాలనీలో 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్,పార్టీ మండలాధ్యక్షులు ముక్కీస రత్నాకర్ రెడ్డి,పంచాయితీ కార్యదర్శి సురేష్,ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి

### సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి

**ప్రజాపక్షం/బెజ్జంకి:** గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరు భాగస్వాలవ్వాలని సర్పంచ్ ముక్కీస కవిత రత్నాకర్ రెడ్డి అన్నారు.శనివారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ ఆధ్వర్యంలో పంచాయితీ కార్యదర్శి అనూష అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు.ఈ సంధర్భంగా అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సలహాలు సూచనలు ఇవ్వాలని పాలకవర్గంతో చర్చించి సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## అనాథ కుటుంబానికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** భర్త, తల్లిదండ్రులు ఆకాల మరణం చెందడంతో అనాథగా మిగిలిన తోటి స్నేహితురాలికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. జగదేవ్‌పూర్ మండల పరిధిలోని మునిగడప గ్రామానికి చెందిన ఎల్ల పద్మ భర్త గత ఆరు సంవత్సరాల క్రితం ఆకాల మరణం చెందగా, తన ఇద్దరు పిల్లలతో తన తల్లి దండ్రులతో మునిగడపలో నివాసం ఉంటున్నారు. అయితే గత రెండు సంవత్సరాల క్రితం తల్లి గుండె పోటుతో మృతి చెందారు. ఈక్రమంలో తండ్రి ఎల్మ నర్సయ్య ఇటీవల మృతి చెందటంతో ఆమే ఒంటరిగా అనాథగా మిగిలింది. అనాథైన పద్మకు ఎలాంటి స్థిరాస్థులు లేక పోవడం కడు ధయనీయ పరిస్థితిలో ఉన్న పద్మకు తనతోటి 2001 2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు నరేష్,సత్యనారాయణ, సతీష్, నవీన్, బాల్‌లక్ష్మి , జయ, సబీత, సాహిన్ శనివారం అమేను పరామర్శించి రూ. 11వేలు నగదుతో పాటు 75కిలోల బియ్యం అందజేసి అండగా నిలిచారు. పూర్వ విద్యార్థులందరం ఎల్లప్పుడు పద్మ కుటుంబానికి ఉంటామని వారు పేర్కొన్నారు.



## స్నేహితుడి చావుతోనైనా... తోటి స్నేహితులకు మార్పు రావాలి

### కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి

**ప్రజాపక్షం, కమలాపూర్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఓ యువకుడి అంతిమయాత్రలో కాజీపేట ఏసిపి పింగిళి ప్రశాంత్ రెడ్డి పాల్గొని ఆయన ఇచ్చిన ప్రసంగం సభ్య సమాజాన్ని కంటతడి పెట్టించింది. పుట్టినరోజు, పెళ్ళిరోజు, రాజకీయ నాయకులు గెలిచినా, ఓడిన, చచ్చినా ఇలా ప్రతి కార్యక్రమంలోను యువత మద్యం తాగి డ్రైవింగ్ అతివేగంగా చేయడం ప్రమాదవశాత్తు చనిపోవడం ఆ కుటుంబానికి తీరని బాధ మిగిల్చి వెళ్ళిపోవడం వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని, ఇప్పటికైనా యువకులారా మద్యం తాగడం మానేయండి, గంజాయికి దూరంగా ఉండండి, మీ స్నేహితుడి చావు తోనైనా ఇక మీలో మార్పు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, చనిపోయిన మీ మిత్రుడి తల్లిదండ్రులకు మేమున్నాము... మీ కొడుకు లాంటి వాళ్ళని భరోసా కల్పిస్తూ భవిష్యత్తులో మద్యం, గంజాయికి దూరంగా ఉంటామని వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపినప్పుడే మీలో మార్పు చెందినట్టుగా భావిస్తానని అన్నారు. మృతి చెందిన ఆ యువకుడి తల్లి మాట్లాడుతూ బిడ్డలారా మీ కోసం మేము తెల్లవారుజామున 6 గంటలకు బుక్కెడు అన్నం తిని కూలీ పనులకు వెళ్ళి నా కొడుకులు మంచిగా చదివి ఉద్యోగాలు సంపాదించాలని పనులు చేసూకుంటూ జీవనం కొనసాగిస్తుంటే... జల్సాలకు అలవాటు పడి కన్నతల్లిదండ్రులకు ఇలాంటి కొడుకులు లేని బాధలు మిగిల్చడం ఈ యువతకు ఎంత వరకు సమంజసమని కన్నీటి పర్యంతమైన ఆ తల్లి ఆవేదనను ఆ ఏసిపి వినిపించిన తీరు ప్రతి హృదయాన్ని కంటతడి పెట్టించింది.

## వేం నరేందర్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన బాలలక్ష్మి

**ప్రజాపక్షం /జనగామ :** కాంగ్రెస్ నుండి రాజ్యసభ సభ్యులుగా నామినేషన్ వేసిన వేం నరేందర్‌రెడ్డిని బిసి కమీషన్ సభ్యురాలు బాలలక్ష్మి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర నాయకులు ఉడుత రవి యాదవ్‌తో కలిసిన బాలలక్ష్మి రాజ్యసభ్యులుగా ఎన్నిక కానున్న వేం నరేందర్‌రెడ్డి ఆయన ఫోటోతో ఉన్న చిత్రపటాన్ని అందజేసి శాలువాతో సత్కరించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో ముఖ్యపాత్ర పోషించిన వేం నరేందర్‌రెడ్డి రాజ్యసభ సభ్యుడిగా తనదైన శైలిలో అగ్ర నాయకత్వానికి సూచనలు, సలహాలు ఇచ్చి రాహుల్ గాంధీని దేశ ప్రధానిగా చేయడం కోసం కృషి చేయాలని కొనియాడారు. వేం నరేందర్‌రెడ్డి రాజకీయ ఛాణుక్యుడని, పేద ప్రజల పెన్నిదిగా ఉన్న ఆయన దేశ రాజకీయాల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేత

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ అందజేయడం జరిగింది. శనివారం ప్రపంచ మహిళా దినోత్సవం లయన్స్ క్లబ్ నిర్వహిస్తున్న వారం రోజుల కార్యక్రమాలలో భాగంగా మహిళలకు కుట్టుమిషన్స్ అందించడం జరిగింది. స్టేషన్‌ఘనపూర్‌కు చెందిన నిరుపేద మహిళ స్రవంతికి రూ.10500ల విలువగల కుట్టుమిషన్‌ను వారి సహకారంతో అందజేయడం జరిగిందన్నారు.జోన్ చైర్మన్ కర్ణాకర్‌రెడ్డి, క్లబ్ సెక్రటరీ అంచూరి యుగంధర్, సభ్యులు శివప్రసాద్, అక్షయ, గ్రామస్థులు, పాల్గొన్నారు.

## వైద్య శిబిరం విజయవంతం

**ప్రజాపక్షం/కొడకండ్ల:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. సర్పంచ్ దూలం మమత సతీష్‌గౌడ్, ఉప సర్పంచ్ మహ్మద్ షెనా, కంటి డాక్టర్స్, మహిళా వైద్య నిపుణులు ఆర్థోపెడిక్ వైద్యులు, జనరల్ ఫిజీషియన్,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శి

**ప్రజాపక్షం/గూడూరు;** మహబూబాబాద్ జిల్లా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ని గూడూరు గ్రామానికి చెందిన ఆలెటి సోమయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఈసందర్భంగా గూడూరు సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలు నాయక్ మృతుడి నివాసానికి వెళ్లి పార్థివదేహానికి పుష్పాంజులి ఘటించి నివాళులు అర్పించారు.సోమయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఉపసర్పంచ్ చంటి స్వామి నాయకలు బీరం శ్రీపాల్‌రెడ్డి రసూల్ వార్డుసభ్యులు చిరబోయిన కుమార్ వాంకుడోత్ శ్రీనువాస్ పత్తేమ్ వెంకన్న దరావత్ కిషన్ గార్లపాటి శిరిష మౌనిక భద్రమ్మ నాయకలు పాల్గోన్నారు.